17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

బుధవారం | 24 ఏప్రిల్ 2024 | పేజీలు 13


## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

### ఎన్నికల ప్రచారంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మర వీధి, గరీబ్ నగర్, ఎస్సీ కాలనీల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. కాలనీల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్ షో, ర్యాలీల్లో పాల్గొన్నారు. అమిలినేని మాట్లాడుతూ కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ఉంది కానీ వాటి నుంచి ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని, ప్రజల నుంచి పన్నులు కట్టించుకుంటున్నారే తప్ప వాటికి సరైన పారిశుద్ధ పనులు చేయించడం లేదని వారు ప్రజల నుంచి పన్నులు అయితే కట్టించుకుంటున్నారు తప్పితే వాటి ద్వారా ప్రజలకు అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజిలు, పారిశుద్ధ పనులు చేయకుండా ప్రజలను రోగాలా బారిన పడేస్తున్నారని మరో రెండు నెలల్లో తెలుగుదేశం పార్టీ

మిగతా 2లో



### విజయనగర్ కాలనీలో పర్యటించిన జేసీ ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్

తాడిపత్రి పట్టణంలోని విజయనగర్ కాలనీలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వార్డులో ప్రజలను పలకరిస్తూ వారి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుత వైకాపా లనలో పలు సమస్యలతో ప్రజలు విసుకు చెందారన్నారు. ప్రజా సమస్య పరిష్కారం కావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న ఒక చంద్రబాబుకె సాధ్యమన్నారు. తెలుగు దేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డిని గెలిపించాలని ప్రజలకు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జెసి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





## భారీ జనసందోహంతో..

### సత్యకుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు

#### హాజరైన కేంద్రమంత్రి వీకేసింగ్, సినీనటుడు సాయికుమార్

ధర్మవరం, మేజర్‌న్యూస్ : భారీ జనసందోహం మధ్య కూటమి బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ మంగళవారం 1.30 గంటలకు తమ నామినేషన్ దాఖలుచేశారు. ఈ నామినేషన్కు నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది తరలిరావడంతో ధర్మవరం అటు పసుపు, ఇటు కాషాయమయిపోయింది. సత్యకుమార్ యాదవ్ నామినేషన్‌కు ముఖ్యఅతిథులుగా కేంద్ర మంత్రి విజయ్ కుమార్ సింగ్, టీడీపీ నియోజక వర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్, సినీనటుడు సాయికుమార్, జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ నామినేషన్ సం దర్భంగా శ్రేణులతో ప్రధాన వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. మొదట తిక్కస్వామి నగర్ లోని శివాలయం వద్ద శివునికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 11గంటలకు ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో ప్రత్యేక వాహనంపై సినీనటుడు సాయికుమార్, పరిటాలశ్రీరాములు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

02



## దటీజ్... వీరాంజనేయులు

### సింగనమల నియోజకవర్గానికి అతడే... వీరుడు

- ఎన్నికల ప్రచారంలో వీరాకు అడుగడుగున ప్రజాదరణ..
- నేడు నామినేషన్ వేస్తున్న నియోజకవర్గ ప్రజలందరూ ఆశీర్వదించండి...
- జగనన్నను సీఎం చేసుకుంటే మరింత సంక్షేమం
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు

గార్లదిన్నె మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏదైనా చెప్పాడంటే తప్పని సరిగా అమలు చేస్తాడని శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. మం డలం పరిధిలోని జంబులదిన్నె, జంబులదిన్నె కొట్టాల, తలగాసిపల్లి, గార్లదిన్నె గ్రామాలలో "మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వైయస్సార్ ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులు, అనంతపురం ఎంపీ అభ్యర్థి, ఎం. శంకర్ నారాయణ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డిలతో కలిసి వీరాంజనేయులు నిర్వహించారు. పార్టీ శ్రేణులు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ

మిగతా 2లో

## నగర రూపురేఖలు మారుస్తాం..



తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

అనంతపురం నగరం రూపురేఖలను పూర్తిగా మారుస్తామని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. నగర శివారు ప్రాంతంలోని నారాయణపురం పంచాయతీ పరిధిలో ఉన్న సోమనాథ నగర్ లో ఆయన తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు రమణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మొహమ్మద్ తో కలిసి ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అందించే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందించడమే కాకుండా వారికి బస్సు ప్రయాణంలో ఉచితంగా

మిగతా 3లో



## తాడిపత్రిలో ఫయాజ్ నేతృత్వంలో జోరందుకున్న ప్రచారం

### కేతిరెడ్డి పెద్దారెడ్డి విజయమే లక్ష్యం

- ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఎంపి శంకర్ నారాయణ లకు మద్దతుగా ఫయాజ్ ప్రచార హోరు
- ప్రతి వార్డులోనూ ఆత్మీయంగా పలకరిస్తూ కార్యక్రమం
- బ్రహ్మరథం పడుతున్న అభిమానులు

అనంతపురం, మేజర్ న్యూస్ :

తాడిపత్రి పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు, ఫయాజ్ బాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ బాషా ఆధ్వర్యంలో ప్రచార హోరు కొనసా గుతోంది. మంగళవారం తాడిపత్రి పట్టణంలోని ఆరవ వార్డు పాత మార్కెట్ ప్రాంతంలో ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి

మిగతా 4లో

## అక్కడ చంద్రబాబు.. ఇక్కడ పరిటాల సునీతమ్మే రావాలి..

04



### చంద్రబాబు నుంచి బీఫామ్ అందుకున్న పరిటాల సునీత

అనంతపురంబ్యూరో,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఉండవల్లి లోని ఆయన నివాసంలో రాష్ట్ర మాజీ మంత్రి పరిటాల సునీత మంగళవారం బీఫామ్ ను అందుకున్నారు. రాప్తాడు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో ఆమెకు చంద్రబాబు నాయుడు బీఫామ్ ను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. రానున్న ఎన్నికలలో అఖండ విజయాన్ని సాధించాలని కోరారు. ఆయన ఆదేశాల మేరకు రాప్తాడులో ఘన విజయం సాధిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజలందరికీ మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి

### ఎన్నికల ప్రచారంలో బిఎస్ మక్బూల్



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధికై మంచి చేసిన వైయస్సార్సీపి ప్రభుత్వానికి మద్ద తిచ్చి మరోసారి జగనన్నను సీఎం చేసుకోవాలని కదిరి వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ఓటర్లను కోరారు. మంగళవారం కదిరి రూరల్ మండల పరిధి లోని అలీపూర్ తండా, వరిగిరెడ్డి పల్లి, కట్లతండా, వరిగిరెడ్డి పల్లి తండా, కొండమనాయునిపాల్యం, యాకాలచెరువు, వై.కొత్తపల్లి, చిగురు మానుతాండ, చవట తండా, గోల్లోళ్ళ చెరు వు, ముత్యాల చెరువు గ్రామాలలో స్థానిక నాయకుల తో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ గడపగడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని కోరారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా

02

## ఎస్ఎఫ్ఐ మోడల్ ఎంసెట్ పోస్టర్లు ఆవిష్కరణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలో జేఎన్టీయూఏ పరిధిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పీవీకే ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే ఎంసెట్ పరీక్షను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ కోరారు. మంగళవారం జేఎన్టీయూ వీసీ ఆచార్య శ్రీనివాసరావు, రిజిస్టర్ ఆచార్య శశిధర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఏప్రిల్ 29వ తేదీ నుండి మే 5వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్న 12 గంటల వరకు ఆన్లైన్ లో ఎంసెట్ పరీక్ష నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు రిజిస్ట్రేషన్ కోసం 9052152256, 9347714968 నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు, భీమేష్, వంశీ, మోహన్, సోము, చంద్ర, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాహనాల దారి మళ్లింపు : ఎస్ఐ



**శింగనమల మేజర్ న్యూస్** :మండల కేంద్రంలో 24వ తేదీ నుంచి ఈనెల 25వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు వాహన దారులు సింగనమల పాత మరవ దగ్గర మలుపు తిప్పుకొని సింగనమల లోకి వెళ్లాల ని ఎస్ఐ చంద్రశేఖర్ సూచించారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయం లో జరగబోయే నామినేషన్ ప్రక్రియ సందర్భంగా వాహనదారులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసు వారికి సహకరించాలని సూచించారు అనంతరం వాహనదారులకు ఎటువం టి ఇబ్బంది లేకుండా ఊరి చివర నుంచి ఊరులోకి వచ్చేలా ఒక దారి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే జరగబోయే సార్వత్రిక ఎన్నికల నిమిత్తం ప్రజలు వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నామినేషన్ ప్రక్రియ జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సింగనమల ఎస్ఐ చంద్రశేఖర్ హెడ్ కానిస్టేబుల్ భాష ,అంజన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టిడిపిలోకి స్టోర్ ఓబులరెడ్డి...
### సోదరులతో సహా 10 కుటుంబాలు చేరిక..
### సాదరంగా ఆహ్వానించిన జెసి ప్రభాకర్ రెడ్డి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** తాడపత్రి నియోజకవర్గంలో రోజురోజుకు టిడిపిలోకి వలసలు పెరుగుతున్నాయి. ఎటికేలకు పాలెం స్టోర్ ఓబులరెడ్డి సొంత గూటికి చేరుకున్నారు. వైసిపి పార్టీని వీడి తన సోదరులతో సహా 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. టిడిపి సీనియర్ నేత జెసి ప్రభాకర్ రెడ్డి వారికి సాదర స్వాగతం పలికారు. పాలెం స్టోర్ ఓబులరెడ్డి తిరిగి టిడిపిలోకి చేరి జెసి అస్మిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తానని పేర్కొనడం పట్ల తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆదేశాల మేరకు, మం గళవారం మండల పరిధిలోని శీర్పి, గంగ వరం మరియు దుద్దెకుంట గ్రామ పంచా యతీలలో, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జరు గుతున్న వాటర్ హార్వెస్టింగ్ పాండ్స్, ఫారం పాండ్స్ ఎంపీడీవో సుబ్బరాజు పనులను పరిశీలించి, వాటికి సంబంధించిన మాస్టర్లను తనిఖీ చేసి, ఉపాధి హామీ వేతనదారుల తో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్బ రాజు, అదనపు కార్యక్రమ అధికారి సూర్య ప్రకాష్, టెక్నికల్ అసిస్టెంట్స్ నాగేంద్రప్ప, విజయ్ కుమా ర్, అరవింద్ ఫీల్డ్ అసిస్టెంట్లు వినోద్ కుమార్, మహేంద్ర, మురళి తదితరులు పాల్గొనడం జరిగినది.

## శాస్త్రోక్తంగా సామూహిక సత్యనారాయణ వ్రతం


శివ కోటి ఆలయంలో సత్యనారాయణ వ్రతం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** చైత్రమాస పౌర్ణమి పురస్కరించుకొని నగరంలోని పలు ఆలయాలలో, మందిరాలలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడవ రోడ్డు లోని శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో మందహాసమును ఏర్పాటు చేసి కథ విధానము చెబుతూ ఉంటే భక్తులు ఆచరించారు. శివకోటిలో సత్యనారాయణ వ్రతాన్ని పండితులు కథ విధానాలను చెప్పిన అనంతరం భక్తులు స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. శారద నగర్ లోని శంకరమఠంలో సత్యనారాయణ వ్రతాన్ని ఆచరించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## భారీ జనసందోహంతో..

▸▸ మొదటి పేజీ తరువాయి

అక్కడి నుంచి ప్రారంభమైన ర్యాలీ దిమ్మిల సెంటర్, నేసేపేట, తేరుబజా రు, అంజుమన్ సర్కిల్, కాలేజ్, కళాజ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్వరకు సాగింది. వీరి ర్యాలీలో ప్రజలు అడుగడుగునా ప్రహ్మరథం పట్టారు. దీంతో దాదాపు 3గంటల పాటు వీరి ర్యాలీ కొనసాగిందంటే జనం ఏస్థాయిలో చెప్పకనే తెలుస్తుంది. దాదాపు 20వేల మందికి పైగా అభిమానులు నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇటీవల బీజేపీలోకి చేరిన గిర్రాజు నగేశ్ ఇంటి వద్ద పూలమా లలతో ఘనస్వాగతం పలికారు. కన్యకాపరమేశ్వరి ఆలయం వద్దకు రాగానే వేదపండి తులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని ఆశీర్వదించారు. అంబేద్కర్ సర్కిల్ వద్దకు రాగానే ఇటీవల టిడిపిలో చేరిన చందా రాఘవ అనుచరులు కేంద్రమంత్రి వికేసింగ్ సినీ నటుడు సాయికుమార్, అభ్యర్థి సత్య కుమార్ యాదవ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు చిలక మధుసూదన్ రెడ్డి,



చందా రాఘవలను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అంతేకాకుండా అధిక బాగం ముస్లీంలు సైతం సత్యకుమార్యాదవ్‌కు సంఘీబావం తెలపడం ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. ఆటునుంచి అంజుమన్ సర్కిల్లోకి రాగానే సమయం దాటిపోతుం డటంతో ఒక కిలోమీటరు ఉండగా మంచి ముహూర్తం దాటిపోతుందన్న ఆందోళ నతో తప్పని పరిస్థితులలో అక్కడే ఉన్న షేర్ఆటోలోకి ఎక్కి ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ దాఖలుచేశారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల విజయ్ కుమార్, కమతం కాటమయ్య, భీమినేని ప్రసాద్ నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, టిడిపి జిల్లా నాయకులు కొత్తపేట ఆది, శ్రీశైలం పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అసత్య ప్రచారాలు..
### వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిన నాయిబ్రాహ్మణ నాయకులు ఎవరో చెప్పాలి...
### రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లనూరు ప్రసాద్




**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** వైసీపీ నుండి టిడిపిలోకి వందమంది నాయిబ్రాహ్మణలు చేరినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లనూరు ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన నాయిబ్రాహ్మణలు ఎవరో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. సచివాలయం సాక్షిగా చంద్రబాబు నాయుడు నాయిబ్రాహ్మణ లను దూషించిన విషయాన్ని ఇంకా నాయిబ్రాహ్మణలు మరచిపోలేదన్నారు. టిడిపి హయాంలో నాయిబ్రాహ్మణలకు మంచి జరిగిందా.. లేక వైసిపి హయాంలో మంచి జరిగిందా.. చర్చకు సిద్ధమన్నారు. కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు చిరంజీవి, ప్రధాన కార్యదర్శి కళాకారుల సంఘం నాయకులు నాగరాజు, ఇందిరానగర్ సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

▸▸ మొదటి పేజీ తరువాయి

అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమం త్రి అయిన వెంటనే మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు వేసుకుని అవసరమైన చోట డ్రైనేజిలు, సీసీ రోడ్లు నిర్మించి ప్రజలు కట్టిన పన్నులకు న్యాయం చేస్తామని, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుంటామన్నారు. అందుకు మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల సైకిల్ గుర్తుకు ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించా లని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపాలిటీ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకు లు, జనసేన పార్టీ నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బ్రహ్మరథంపై ఊరేగిన సీతారాములు
### కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు...


బ్రహ్మ రథముపై సీతారామ సమేత లక్ష్మణుడు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** అనంతపురం ఒకటో రోడ్డు లోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో శ్రీరామన వమి బ్రహ్మోత్సవాలలో భాగంగా బ్రహ్మరథ ముపై సీతారామ లక్ష్మణ సమేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారి మూల విరాట్ కు సుగంధ జలాలు, పంచామృత అభిషేకాలు, వివిధ పుష్ప మాలలతో అలంకరిం చి మడుగుతేరును లాగారు. సాయంత్రం బ్రహ్మరథముపై నవ దంపతులు సీతా రామయ్య లక్ష్మణుడు బంగారు ఆభరణాలతో పుష్ప మాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించుకొని నగర ప్రజలకు కటాక్షించారు. ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించా యి. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అర్చకులు నరసింహ శాస్త్రి, కిషోర్ హర్ష, ఈవో రమేష్ బాబులతోపాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఓటర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థుల నుండి అవ్వతాతల వరకూ అన్ని వర్గాల వారికి మంచి చేసిన ప్రభు త్వాన్ని మళ్లీ తెచ్చు కోవాలని కోరారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం తోపాటు వారికి 50 శాతం రిజర్వేషన్లు కల్పించి అన్ని రంగా లలో అగ్రపీఠం వేసిన జగనన్నను గెలిపిం చాలన్నారు. నవరత్నాల పేరుతో సంక్షే మాభి వృద్ధిని అందించి నిరుపేదలకు అండగా నిలబడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు.ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిలబడ్డ వాలంటీర్ల సేవలు తిరిగి పొందా లంటే జగనన్న ప్రభు త్వమే ఉండాలన్నారు. 14 సంవత్సరాల అధి కారంలో పేదల కోసం పైసా ఖర్చు పెట్టిన ప్రతిపక్ష నాయకుడు, నేడు సంపద సృష్టి, 20 లక్షల ఉద్యోగాలంటూ మరో మోసానికి తెరలేపిన చంద్రబాబు బూటకపు మాటలు నమ్మవద్దన్నారు. ఈ ప్రచార కార్యక్ర మంలో మాజీ ఏ డీ సీ సీ బ్యాంక్ చైర్మన్ శివశంకర్ రెడ్డి, ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, జడ్పి టిసి భూక్యా రాధాకృష్ణ నాయక్, జెసిఎస్ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ కృపాకర్ రెడ్డి, కన్వీనర్ ప్రకాష్, ఎంపీటీసీ మధుకర్ రెడ్డి, సర్పంచులు రాఘవేంద్ర,సీన నాయక్,విశ్వనాథ్, మణికంఠ నాయక్ ఎంపీటీసీ నరసిం హులు , లీగల్ సెల్ జోనల్ ఇంఛార్జి లింగాల లోకేశ్వర్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## దటీజ్... వీరాంజనేయులు

▸▸ మొదటి పేజీ తరువాయి



పథకాలను వివరించి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాల ని అభ్యర్థిం చారు. వారు మాట్లాడు తూ.. జగనన్న పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నార న్నారు. చంద్రబాబు గతంలో 600 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ఈ విషయం ప్రజలు ఎప్పటికీ మరువరన్నారు. ఇప్పుడు 6 హామీలతో ప్రజల్లోకి వస్తున్న చంద్రబాబుకు 2019 ఎన్నికల ఫలితాలే పునరావృతమవుతాయని చెప్పారు. నియోజకవర్గంలోని టిడిపి వాళ్ళు పగటి కలలు కంటూ వారి సమయాన్ని వృధా చేసుకుంటున్నారన్నారు. ప్రజలకు ఏం చేయలేని టిడిపి ఓట్ల కోసం నానా తంటాలుపడుతూ అబద్ధపు హామీలతో ప్రజల్లోకి వస్తుంటే ప్రజలు నిలదీస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వంలో అర్హులైన అన్ని పార్టీల వారికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. అబద్ధపు హామీలతో వస్తున్న చంద్రబాబు కావాలా మాట నిలబెట్టుకున్న జగనన్న కావాలా అని ప్రజలు బేరీజు చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులమైన తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ వై నారాయణ రెడ్డి, మండల కన్వీనర్ కనంపల్లి నరేంద్ర రెడ్డి, ఎంపీపీ వెంకట్ నారాయణ, సుధాకర్ రెడ్డి, కురుబ రాంచంద్ర, కొంచెం రామ్మోహన్ రెడ్డి, అట్టే శ్రీనివాసులు, బి ఎస్ రామాంజనేయులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నగర రూపురేఖలు మారుస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి



అందిస్తున్నారని మహిళలకు పెద్దపీట వేస్తూ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన పథకాలు ప్రతి కుటుంబానికి పెద్ద ఎత్తున లబ్ధి చేకూరుస్తాయని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన తెలిపారు. తాము అధికారంలోకి వస్తే నగరంలో తాగునీటి సమస్యను పూర్తిగా నివారిస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీని తీసుకువచ్చి ప్రజలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తామన్నారు. తమ ప్రభుత్వం ప్రజలకు నమ్మకాన్ని కల్పిస్తుందని వెల్లడించారు. రాష్ట్ర రూపురేఖలను మార్చేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తామని తెలియజేశారు. రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి స్టోర్ బాల మునేంద్ర విజయ బాబు హాజీ వద్దే హరి, వెంకటరాముడు చలం రంగబాబు, అభిలేష్ నాగార్జున , నాయకులు కార్యకర్తలు టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

## ఏపీలో వాలంటీర్ల రాజీనామాల పరంపర కొనసాగుతూనే ఉంది



**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మలపనగుడి గ్రామ సచివాలయం గ్రామ వాలంటీర్లు రాజీనామా చేసి వైసీపీ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని ప్రకటించారు. మంగళవారం నాడు ఎంపిడివోకి రాజీనామా లేఖలను అందజేశారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ వాలంటీర్ల వ్యవస్థ ను అవహేళన చెయడంతో మొదలైన రాజీనామాలు ఈరోజు వరకు వేల మంది వాలంటీర్లు రాజీనామా చేశే వరకూ వెళ్ళింది. చూస్తుంటే ఈ రాజీనామా పరంపర ఇప్పటిలో ఆగేలా లేదు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలో వేసిన సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయం నందు హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు విజ్జి ఆచారి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయానికి స్వామివారికి గంగా పూజ వివిధ అభిషేకాలు ఆకు పూజ తదితర పూజలు నిర్వహించినట్లు అర్చకులు విజ్జి స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారిని వందలాది మంది దర్శించుకున్నారు.

### దృష్టిలోపం అధిగమించి, విద్యార్థిని పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎం.హాజీమా దృష్టి లోపం అధిగమించి, ప్రధానోపాధ్యాయులు శేషగిరి ఉపాధ్యాయ బృందం సహకారంతో, పదవ తరగతిలో సహాయకారులచే పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించిందని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ నిన్న విడుదలైన పదవ తరగతి ఫలితాలలో గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఎం. హాజీమా దృష్టి లోపం గల విద్యార్థిని పదవ తరగతి పరీక్షల్లో 317 మార్కులు సాధించిందని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినికి ఎంఈఓ హెచ్ఎం ఉపాధ్యాయ బృందం విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు.

## జై భారత్ నేషనల్ పార్టీలో చేరిన విద్యార్థి యువజననేత ఆకుల రాఘవేంద్ర



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విశాఖపట్నం లో జై భారత్ నేషనల్ పార్టీ ఆఫీసు లో ఆ పార్టీ అధ్యక్షులు , మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ వి వి లక్ష్మీ నారాయణ విద్యార్థి, యువజన ఉద్యమ నేత ఆకుల రాఘవేంద్ర కి కండువ వేసి సాదరంగా పార్టీ లో కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు వివి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే అనేక పోరాటాలు ఉద్యమాలు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థి,యువత సమస్యల పరిష్కారం కోసం , విద్యారంగా అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన విద్యార్థి యువజన నేత ఆకుల రాఘవేంద్ర ను మా పార్టీలోకి మా కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నాం అన్నారు. జై భారత్ నేషనల్ పార్టీ ఎల్లప్పుడు ఈ దేశ యువత దేశ ప్రజల భవిష్యత్తు కోసం మంచి ఆశయ సిద్ధాంతాలతో , విజన్ తో అప్పు, అవినీతి, డ్రగ్స్, రౌడీయిజం, పర్యావరణ విధ్వంసం లేని సమాజ నిర్మాణానికి , ప్రత్యేక హెూదా సాధన కోసం విభజన హామీల అమలు కోసం పార్టీ కృషి చేస్తుందన్నారు.

# మెట్టుకు కురుబల మద్దతు

### మాజీ ఎమ్మెల్యే చనమల్లప్ప కుమారుడు వైసీపీలోకి చేరిక



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే చెన్నమల్లప్ప కుమారుడు కృష్ణ మీనాతోపాటు గుమ్మగట్ట కురువ కులస్తులు మెట్టు గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి నివాసంలో గుమ్మగట్ట కురుబ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని పార్టీలోకి మెట్ట గోవింద్ రెడ్డి ఆహ్వానించారు. అనంతరం పార్టీలోకి చేరిన మాజీ ఎమ్మెల్యే చన్నమల్లప్ప కుమారుడు కృష్ణ మీన మాట్లాడుతూ రాయదుర్గం అభివృద్ధి కొరకు కురుబల సంక్షేమం కొరకు తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలోకి చేరామన్నారు. వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి బలపరచడానికి, గెలిపించడానికి తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలోకి చేరమన్నారు. రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన జగన్మోహన్ రెడ్డి మరొకసారి సీఎం కావాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం మెట్టు గోవింద్ రెడ్డి మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గంలో వైసిపి కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించడానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా వైసీపీ పార్టీలోకి వస్తున్నారు అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పార్టీని వీడి, నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు ప్రజలకు ప్రతి ఒక్క సంక్షేమ పథకాలతో పాటు దుర్గంలో అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. రాష్ట్రంలో మరొకసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో కుల సంఘ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నన్ను గెలిపించడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన చేరిన వ్యక్తులను కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఆర్టి కాంత రెడ్డి, కురబ రుద్రముని, రామకృష్ణ, గోనబాయి ప్రతాపరెడ్డి, బిటిపి గోవిందు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో పోలింగ్ కేంద్రాలను మంగళవారం మండల అధికారులు పరిశీలించడం జరిగింది. త్వరలో జరుగబోవు సాధారణ ఎన్నికలలో భాగంగా, బెలుగుప్ప గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న సెక్టార్ 24లో పోలింగ్ కేంద్రాలు 197, 198, 189, 191లలోని సదుపాయములను ఎంపీడీవో సుబ్బ రాజు, ఎస్సైశివ, ఈఓఆర్డి మాధవ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారి -1 మల్లా రెడ్డి, మండల వ్యవసాయ ఆధికారి పృథ్వీ కుమార్, హౌసింగ్ ఏ ఈ శివారెడ్డి, వీఆర్వో రాజశేఖర్ పాల్గొని పరిశీలించడం జరిగింది.

### క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన గొడిసిలపల్లి బసవనగుడి బుల్డోజర్స్ జట్టు



**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** శ్రీ రామనవమి సందర్భంగా గోడిసిలపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గొడిసిలపల్లి బసవనగుడి బుల్డోజర్స్ జట్టు విజేతగా నిలిచింది. ఈ విజయంతో వచ్చిన డబ్బులలో పదివేలు రూపాయలు బసవనగుడి ఆలయం ధర్మకర్తలు శివారెడ్డి, తిప్పేస్వామీ లకు విరాళంగా జట్టు సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, ఆలయ ధర్మకర్తలు శివారెడ్డి తిప్పేస్వామి, క్రికెట్ జట్టు సభ్యులు జి. అశోక్, కృష్ణారెడ్డి జగనాథ్ రెడ్డి, దేవరాజు, సుధాకర, లోకేష్, శేఖర్, రామక్రిష్ణ, హనుమంతరెడ్డి. కురుబ నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ అభ్యర్థికి మద్దతుగా పార్టీలోకి చేరిన 75కుటుంబాలు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం వెస్ట్ కోడిపల్లి గ్రామానికి చెందిన 75 వైసీపీ కుటుంబాలు కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు మద్దతుగా ప్రజావేదిక వద్ద పసుపు కండువా కప్పుకుని టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల పార్టీ కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు పుట్టినరోజు సందర్భంగా అమిలినేని సురేంద్ర బాబు, రాజగోపాల్ కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రమాదంలో గాయపడిన కార్యకర్తను పరామర్శించిన ధర్మతేజ



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా కుందుర్పి మండలం వడ్డీపాళ్యం గ్రామానికి చెందిన చంద్ర రాజు వంట చేస్తూ ప్రమాధానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అల్లుడు దేవినేని ధర్మతేజ పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తెలుగు దేశం పార్టీ తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.

### టీడీపీ అభ్యర్థికి మద్దతుగా పార్టీలోకి చేరిన 10 కుటుంబాలు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా కంబదూరు మండలం మరిమాకులపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కుటుంబాలు ఎస్ హరికృష్ణ, ఈరన్న, చిన్నంపల్లి హనుమంతరాయుడు, బాలకృష్ణ, ఏళ్లచిం త నాగరాజు, ఆవుల ఈరన్న, ఆవుల మరిస్వామి, పూజారి చిత్తయ్య, పూజారి నాగన్న, మంద రామన్న లు కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు మద్దతుగా పసుపు కండువా కప్పుకుని టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో కంబదూరు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాయదుర్గం మండలం పల్లేపల్లి, మెచ్చిరి క్రిటికల్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్

### రౌడీషీటర్లు, పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో ఆకస్మిక తనిఖీలు

### 52 కర్నాటక మద్యం టెట్రా పాకెట్లు స్వాధీనం



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు రాయదుర్గం మండలంలోని క్రిటికల్ గ్రామాలైన పల్లేపల్లి, మెచ్చిరి లో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాయదుర్గం యు.పి.ఎస్ సి.ఐ శ్రీనివాసుల ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలచే ఈ రెండు గ్రామాల్లోని ప్రధాన రహదారులు, కాలనీలలో కవాతు కొనసాగింది. స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం నిర్భయంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ గొడవలు, అల్లర్ల జోలికెళ్లకుండా ప్రశాంతంగా మెలగాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించకుండా పోలీసుశాఖతో సహకరించాలని కోరారు. అనంతరం ఈ రెండు గ్రామాల్లోని రౌడీషీటర్లు, పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. పల్లేపల్లి లోని పాత కేసుల్లో నిందితుడైన శ్రీకాంత్ ఇంట్లో నిర్వహించిన తనిఖీల లో 52 కర్నాటక మద్యం టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నారు.

## భర్త విజయానికి శ్రమిస్తున్న భార్య

### వైసిపి అభ్యర్థిని గెలిపించడానికి విస్తృత ప్రచారం చేపట్టిన మెట్టు సతీమణి



**రాయదుర్గం మేజర్ న్యూస్ :** భర్త విజయానికి, శక్తివంచనీయ లేకుండా శ్రమిస్తున్న రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ విస్తృత ప్రచారం చేపట్టారు. రాయదుర్గం పట్టణంలోని పలు వార్డుల్లో వైసీపీ అభ్యర్థి విజయానికి మహిళలు కంకణం కట్టారు. అనంతరం మహిళలతో ప్రసంగించిన యశోదమ్మ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు విద్యార్థులకు రైతులకు పెద్దపీట వేశారని, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ గత ఐదు సంవత్సరాలు పని చేసింది అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శిల్ప, కౌన్సిలర్లు, మహిళాలు వైసీపీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీఫామ్ అందుకున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా అనంతపురం జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు మంగళవారం బీఫామ్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీమంత్రి పరిటాల సునీత, ఉరవ కొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా పయ్యావుల కేశవ్ బీఫామ్ అందుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు పూర్తిగా ఉందని ప్రతి ఒక్కరూ అఖండ విజయంతో రావాలని కోరారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అభ్యర్థులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. వారితోపాటు మాజీమంత్రి ఆదినారాయణ రెడ్డి ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీకి ఓటు.. అభివృద్ధికి బాట

### ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో అమిలినేని



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం భట్టువానిపల్లి ఎన్నికల ప్రచారంలో రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘుజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని అందుకే నాకు చేతనైనంత వరకు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఇక్కడకు వచ్చామని ప్రతి ఒక్కరూ ఎక్కడ ఉన్నా వచ్చి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని, అభివృద్ధి జరగాలంటే ఇక్కడ తెలుగుదేశం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా టీడీపీ గెలిచిన తరువాత తప్పకుండా వాటన్నింటిని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా మే 13 ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కళ్యాణదుర్గం మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## టెన్త్ టాపర్ లక్ష్మి శ్రావణిని అభినందించిన నారాయణ రమేష్ బాబు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** తాజాగా విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఖాజా నగర్ నారాయణ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థిని లక్ష్మి శ్రావణి 595/600 మార్కులతో టాపర్గా నిలిచింది. మంగళవారం లక్ష్మి శ్రావణిని నారాయణ విద్యాసంస్థల ఏజీఎం రమేష్ బాబు అభినందించారు. పాఠశాలలో మొత్తం 78 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 594, 592, 591, 590 పైన ఆరుగురు విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. టాపర్ లక్ష్మి శ్రావణి మాట్లాడుతూ.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహం, డైలీ టెస్ట్ ల నిర్వహణ, రైటింగ్ స్కిల్స్ లో తర్ఫీదు వల్ల మంచి మార్కులు సాధించాలని పేర్కొంది. కార్యక్రమంలో నారాయణ పాఠశాల సి ఓ కోఆర్డినేటర్ ప్రేమ్ సాగర్ విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ప్రిన్సిపల్ శ్రీధర్ విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. మొత్తం 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లికార్జున నాంనేషన్‌ను జయప్రదం చేయండి

### ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు పిలుపు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా రేపు నామినేషన్ వేస్తున్న మల్లికార్జున నామినేషన్ కు వేలాదిమంది తరలి వచ్చి జయప్రదం చేయాలని ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సామాన్య కార్యకర్తగా ఉన్న పాలమల్లికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కేటాయించడంపై పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారని దీంతో బుధవారం జరిగే నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.





# అక్కడ చంద్రబాబు.. ఇక్కడ పరిటాల సునీతమ్మే రావాలి..

### అప్పుడే రాష్ట్రం, నియోజకవర్గం బాగుంటుంది

### వినూత్నంగా ప్రచారం నిర్వహిస్తున్న పరిటాల కుటుంబసభ్యులు

### ఎక్కడ చూసినా అనూహ్య స్పందన

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని.. ఇక్కడ పరిటాల సునీతమ్మ ఎమ్మెల్యేగా గెలవాలని అప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని పరిటాల కుటుంబ సభ్యులు అన్నారు. 3వ రోజు వారు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పరిటాల రవి కోడలు జ్ఞాన రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ లో ప్రచారం నిర్వహించగా... పరిటాల రవి సోదరి ఉష కక్కలపల్లి కాలనీ పంచాయతీలో ప్రచారం చేశారు. అలాగే పరిటాల శైలజ కక్కలపల్లి పంచాయతీలో ప్రచారం చేశారు. వీరు ముగ్గురు వేర్వేరు ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బాబు సూపర్ సిక్స్ పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. మహిళలు వారికి ఘన స్వాగతం పలికారు. కొన్ని చోట్ల హారతులు ఇచ్చి ఆహ్వానం పలికారు.

బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి మీకు తెలుసా.. వాటి వలన ఎంత లబ్ధి జరుగుతుందన్నది అర్థమైందా అన్న విషయాల గురించి తారా చేశారు. చాలా చోట్ల ఈ పథకాలపై మాకు అవగాహన ఉందని.. కచ్చితంగా తమ ఓటు తెలుగుదేశం పార్టీకేనని వారికి మహిళలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ప్రస్తుతం చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని.. ఈ ఐదేళ్ల పాలనలో ఎంత నష్టపోయామని.. దీని నుంచి గట్టెక్కాలంటే కచ్చితంగా చంద్రబాబే మళ్లీ రావాలన్నారు. మరోవైపు రాప్తాడులో కూడా భయానక పరిస్థితులు పోవాలంటే మళ్లీ సునీతమ్మ రావాలన్నారు.

# నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### నా నామినేషన్ మహోత్సవమే.. నా విజయానికి తొలి మెట్టు

### సైకో పాలన పోవాలని రాష్ట్రమంతా చూస్తోంది

### ప్రతి కార్యకర్త వీర సైనికుడిలా పోరాడాలి

### అనంతపురం అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

### తెలుగుదేశం పార్టీ గెలుపు రాష్ట్రానికి అవసరం.. పరిశీలకుడు రమణారెడ్డి



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నా నామినేషన్ మహోత్సవమే.. నా విజయానికి తొలి మెట్టు అవుతుందని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురంలోని తన కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకుడు రమణారెడ్డి, ఇతర ముఖ్య నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. బుధవారం రోజు తాను, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ నామినేషన్ వేయబోతున్నట్టు వివరించారు. అర్బన్ నియోజకవర్గ కార్యాలయం నుంచి తన ర్యాలీ ప్రారంభమవుతుందని.. రాంనగర్ ఫ్లైఓవర్, జడ్పీ కార్యాలయం, సప్తగిరి సర్కిల్, ఓల్డ్ టౌన్ మీ్దుగా ర్యాలీ సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒ?క్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా టీడీపీతో పాటు బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీ...నా విజయానికి సంకేతం అవుతుందన్నారు. ప్రజలంతా ఈ సైకో పాలనను సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని.. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురు చూస్తున్నారని దగ్గుపాటి అన్నారు. ఈ పోరాటంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వీరసైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు. కచ్చితంగా అనంతపురం అర్బన్ తో పాటు పార్లమెంట్ అభ్యర్థి అంబికా కూడా భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### అభివృద్ధి లేదు.. విధ్వంసమే అజెండాగా జగన్ పాలన.. పరిశీలకుడు రమణారెడ్డి

రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి అనేది ఎక్కడా కనిపించలేదని.. కనీసం డ్రైనేజీ కట్టిన పాపాన పోలేదని అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిశీలకుడు రమణారెడ్డి అన్నారు. అంతటా విధ్వంసం, అరాచకంతో సాగుతున్న ఈ పాలన సాగనంపేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో 12లక్షల కోట్లు అప్పులు చేసి.. కేవలం రెండున్న లక్షల కోట్లు సంక్షేమ ఇచ్చామంటే.. మిగిలిన డబ్బంతా ఏమైందని ప్రశ్నించారు. ఎక్కడా రోడ్డు కాదు కదా కనీసం డ్రైనేజి కట్టలేదని మండిపడ్డారు. సాఫ్ట్ వేర్ కంపెనీ రాలేదు.. ఉన్న అండర్ వేర్ కంపెనీని కూడా తరిమికొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పారిశ్రామిక వేత్తగా అభివృద్ధిపై స్పష్టమైన దృక్పథంతో ఉన్న వ్యక్తి దగ్గుపాటి అన్నారు. ఆయన గతంలో ఎంపీపీగా అభివృద్ధి విషయంలో జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్నారని గుర్తు చేశారు. ఇలాంటి నాయకుడిని గెలిపిస్తే.. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తారన్నారు. బుధవారం జరిగే నామినేషన్ లో అన్ని వర్గాల వారు పాల్గొని దగ్గుపాటికి మద్దతు తెలియజేయాలన్నారు.

# జోరందుకున్న ప్రచారం

▸▸ మొదటి పేజీ తరువాయి





పెద్దారెడ్డి, ఎంపీ అభ్యర్థి మాల గుండ్ల శంకర్ నారాయణ కు అండగా నిలవాలని ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. క్యా భాయ్ పాంచ్ సాల్ మే ఆప్కే ఘర్ కు కిత్తే పథకాలు ఆయి.. అంటూ వారిని పలకరించారు. అమ్మ ఒడి పథకం, చేయూత, ఆసరా, చేదోడు, విద్యా దీవెన, వసతి దీవెన, వడ్డీ రుణమాఫీ వచ్చిందా లేదా అంటూ వారిని అడిగి తెలుసుకున్నారు. గత ఐదేళ్ల కాలంలో ఒక్కో కుటుంబానికి జరిగిన లబ్ధి గురించి వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అందించి ప్రతి కుటుంబానికి ఉన్నత స్థాయిని చేర్చిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పాఠశాలల తీరు గత ప్రభుత్వం లో ఉన్న పరిస్థితి ఏమిటని వారిని ప్రశ్నించి వారి ద్వారానే సమాధానాలను పొందారు. అదే విధంగా వైద్య సేవలపై ఆయన ప్రత్యేకంగా వారితో చర్చించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అందిన వైద్య సేవలపై వారు పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రభుత్వం పై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని ప్రజలలో తన ప్రత్యేకతను అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా ప్రత్యేక గుర్తింపును సాధించుకున్నారని రానున్న ఎన్నికలలో విజయమే లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ రాబర్ట్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : 21డివిజన్ మున్నా నగర్ లో ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి వెంకటే శ్వర ప్రసాద్, ఎంపీ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ ని గెలిపించాలని సైకిల్ గుర్తు ఓటువేయలని ప్రచార కార్యక్రమం చేయడం జరిగింది. అలాగే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ నరసింహా టిడిపి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు వెంకటేష్ బూతు ఇన్చార్జిలు వినోద్ నాగభూషణం జిలాన్ పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..

## – జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని గొల్లలదొడ్డి (గుత్తి) గిరిజన గురుకుల కళాశాలలో 2024బి25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు పదవ తరగతి ఉత్తీర్ణులైన గిరిజన, ఇతర కులాల విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, గురుకుల పాఠశాల జిల్లా కన్వీనర్ రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపిసి, సీఈసీ గ్రూపులలో ఒక్కొక్క గ్రూపులో 40 సీట్లు చొప్పున ఖాళీలు ఉన్నట్లు, ఇతర వివరాలకు డబ్ల్యూ, డబ్ల్యూ, డబ్ల్యూ. ఏపీ టీ డబ్ల్యూ గురుకులం. ఏపీ. జి ఓ వి. ఇన్ లో సంప్రదించాలని ఆయన తెలిపారు. దరఖాస్తులు ఈనెల 24 నుండి మే 15 వరకు స్వీకరించబడతాయని పడతాయి తెలిపారు. మొత్తం 120 సీట్లలో 108 సీట్లు గిరిజన విద్యార్థులకు కేటాయించబడతాయని, ఎస్సీలకు 3, బీసీలకు 3, కోసి లకు 3, ఏఈ క్యు 3 సీట్ల చొప్పున కేటాయించినట్లు తెలిపారు.

# అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని క్రిటికల్ గ్రామాలలో కవాతు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని సమస్యా త్మక గ్రామాలైన కామారు పల్లి, కొడిమి, నరసనాయునికుంటలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతపురం రూరల్ సి.ఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు , కేంద్ర సాయుధ బలగాలచే కవాతు కొనసాగింది. ప్రశాంత పరిస్థితులు కల్పిస్తాం స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సి.ఐ ఆయా గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నాకల నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యక్తి మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన రామ్మోహన్ రెడ్డి (59) అనే వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గత కొద్ది కాలంగా చికిత్స కోసం వచ్చిన అతను ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో ఉంటూ జీవనం సాగించేవాడు. మంగళవారం ఉదయం అపస్మారక స్థితిలో పడి ఉన్న అతనిని గమనించిన స్థానికులు సమాచారాన్ని పోలీసులకు అందించారు. దీంతో మృతదేహాన్ని క్యాజువాలిటికీ తరలించగా పరిశీలించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు.



మృత దేహాన్ని మార్చురీల భద్రపరిచినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యు లు సంబంధికులు తగిన ఆధారాలతో వస్తే మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందన్నారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ముహూర్తం దాటి పోతుందని...

## ఆటోలో వెళ్లి నామినేషన్ దాఖలు చేసిన సత్యకుమార్, పరిటాలశ్రీరామ్, చిలకం మధు

**ధర్మవరం మేజర్ న్యూస్ :** ఉమ్మడి బీజేపీ అభ్యర్థి సత్యకుమార్యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి అశేష జనవాహిని హాజరుకావడంతో వీరు ఓపెన్ టాప్వహనంపై ర్యాలీగా వెళ్లారు. అయితే ఈ ర్యాలీ కూడా ఆలస్యంగా కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో రెండు కిలోమీటర్లు సాగడానికి 3గంటల సమయం పట్టింది. దీంతో వాళు అనుకున్న ముహూర్తసమయం దాటిపోతుండటంతో అంజుమన్వాళు అనుకున్న ము సర్కిల్లోకి రాగానే వాహనం పైనుంచి సత్యకుమార్, పరిటాలశ్రీరామ్, చిలకం మధుసూదన్రెడ్డిలు ఎవరికి తెలియకుండా కిందకుదిగి షేర్ఆటోను తీసుకుని పక్కమార్గం నుంచి ఆర్డీఓ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో అనుకున్న సమయానికి నామినేషన్ దాఖలు చేయడంతో ఊపిరిపీల్చుకున్నట్టు అయింది. కాగా ఉన్నఫలంగా ఆటో ఎక్కి వెళ్తుపోతుండటాన్ని గమనించిన కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడింది. అంతలోపే నామినేషన్ సమయందాటి పోతుందన్న అనుమానంతో బాడుగ



ఆటోలో వెళ్లిపోయారని తెలపడంతో జనం కూడా చివరికి కాలేజ్ సర్కిల్ వరకు చేరుకున్నారు. నామినేషన్ వేసి బయటకు అభ్యర్థి బయటకు రాగానే అబిమానుల కేరింతలతో కిక్కిరిసిపోయింది.

# అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపండి..

## –ధర్మవరానికి టెక్స్టైల్స్ పార్కును తీసుకొస్తాం –ప్రజలకోసం పనిచేసే సత్యకుమార్యాదవ్ను ఆదరించండి –కేంద్రమంత్రి వీకేసింగ్

ధర్మవరం మేజర్ న్యూస్ : రాష్ట్రంలో సాగుతున్న అవినీతి అసమర్ధ వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపి ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలని కేంద్రమంత్రి విజయ్కుమార్సింగ్ పిలుపు నిచ్చారు. మంగళవారం కూటమి బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి, బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి వీకేసింగ్, పరిటాల శ్రీరామ్ సినీ నటుడు సినీ నటుడు సాయికుమార్, చిలకంమధులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నామినేషన్ దాఖలు అనంతరం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... సత్యకుమార్ నామినేషన్ కు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, అభిమానులు బారీగా తరలిరావడంతో పట్టణమంతా జనసంద్రంగా మారడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. సత్యకుమార్ యాదవ్ ప్రజల మనిషిఅని ఆయనను ఆదరిస్తే ధర్మవరాన్ని ఎంతో అభివృద్ధిపథంవైపు తీసుకెళ్తానన్నారు. సత్యకుమార్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ధర్మవరానికి టెక్స్టైల్స్ పార్క్ తీసుకువచ్చే సత్తా ఆయనలో ఉందన్నారు. సినీ నటుడు సాయికుమార్ మాట్లాడుతూ ధర్మవరంలో ధర్మం ఉండబట్టే ఈ ప్రాంతానికి సత్యకుమార్ ప్రాతినిధ్యంవహించే అవకాశం మీ ఓటు ద్వారా దక్కుతుందన్నారు.సత్యకుమార్ విజయం కోసం తాను కూడా నాలుగు రోజుల పాటు ధర్మవరంలో మకాంవేసి ప్రతిసెంటర్ లో ఓటర్లను కలిసి ఉత్తేజపరచడానికి మళ్లీ వస్తున్నానన్నారు. కేంద్రంలో నరేంద్రమోడి, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని వారి సారధ్యంలో ప్రజల అభివృద్ధికి



విశేష కృషిచేస్తారన్న అభిప్రాయం దేశవ్యాప్తంగా ప్రజల్లో నెలకొందన్నారు. ఆనంతరం సత్యకుమార్ మాట్లాడుతూ.ధర్మవరంలో అరాచక రాక్షస పాలనకు చరమగీతం పాడాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ... నామినేషన్కు అశేష జనవాహిని తరలిరావడం తమ విజయానికి సోపానమన్నారు. రైతులు, యువత, వ్యాపారసంఘాలు, మహిళలు ఈ అవినీతి ప్రభుత్వంతో ఇబ్బందులుపడి రోడ్డెక్కిన పరిస్థితి కూడా లేకపోలేదన్నారు. ఎన్నికలు సమీపించడంతో ప్రతి ఒక్కరు భయాన్ని వదిలి దైర్యంగా జెండా పట్టుకుంటున్నారన్నారు అనంతరం చిలకం మదుసూదన్రెడ్డి మాట్లాడుతూ... ధర్మవరంలో కేతిరెడ్డి అరాచకాలు హద్దులే కుండాపోతోందని అటువంటి వ్యక్తిని ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు.

# మైనార్టీల పక్షపాతి సీఎం జగన్..

## – శంకర నారాయణ నామినేషన్ కార్యక్రమంకు తరలిరండి – వైసీపీ మైనార్టీ నేతలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్టంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముస్లిం మైనారిటీల పక్షపాతిగా సుపరిపాలన అందిస్తున్నారని అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శంకర నారాయణ నామినేషన్ కార్యక్రమానికి మైనార్టీలతోపాటు అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని వైసీపీ మైనార్టీ నేతలు కోరారు.నగరంలోని మేయర్ మహమ్మద్ వసీం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నగర మేయర్ మహమ్మద్ వసీం,వైసిపి మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్,జిల్లా వక్స్ బోర్డ్ అధ్యక్షుడు కాగజ్ ఘర్ రిజ్వాన్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ శంకర నారాయణ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా అనంత వెంకటరామిరెడ్డి నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేసిన రీతిలోనే ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని శంకర నారాయణ నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.దేశంలో ఎన్డీయే ప్రభుత్వంలో ఏదో ఒక రాష్ట్రంలో ముస్లింలపై దాడులు జరుగుతున్నాయని కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయ కత్వం లో రాష్టంలో ముస్లిం మైనారిటీలు ప్రశాంతం గా ఉన్నారన్నారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ సామాజిక న్యాయ నినాదం వైసీపీ ఆవిర్భావం నుండి పాటించి అధికారంలోకి రాగానే రాజకీయ పదవుల్లో నామినేటెడ్ పదవుల్లో సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే



దక్కిందన్నారు.అందులో భాగంగానే ముస్లిం మైనారిటీలకు 7 అసెంబ్లీ సీట్లు వైసీపీలో కేటాయించారన్నారు. జిల్లాలో ఉన్న ముస్లిం మైనార్టీలంతా వైసీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. జిల్లా వక్స్ బోర్డ్ అధ్యక్షుడు కాగజ్ ఘర్ రిజ్వాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాలు చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉండాలన్న లక్ష్యంతో బీసీ ఎస్సి ఎస్టీ మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శంకర నారాయణ నామినేషన్ కార్యక్రమం బుధవారం నగరంలోని సప్తగిరి సర్కిల్ నుండి ర్యాలీగా ఉదయం 9.30 గం లకు ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వరకు జరగనుందని కార్యక్రమంలో నగర ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# టీడీపీ బలపరిచిన కురుబ అభ్యర్థులకు మా మద్దతు

**-రాష్ట్ర కురుబ సంఘం నాయకులు పిలుపు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ కేంద్రం నందు మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర కురువ సంఘం నాయకులు పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కురుబ సంఘం నాయకులకు టికెట్లు కేటాయించి తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులకు కురుబ సంఘం మద్దతు తెలుపుతుందని పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బీకే పార్థసారథి కి మా మద్దతు ఉంటుందని వారు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్‌లో కుప్పం నియోజకవర్గం నందు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనకదాస విగ్రహాన్ని ఏర్పాటు చేయించి ఆవిష్కరించి కురబల సమస్యలను విని వాటి పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు కురుబ లకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయిస్తామని అలాగే కనకదాస పీఠాన్ని ఏర్పాటు చేయిస్తామని కనకదాస జయంతిని రాష్ట్ర ప్రభుత్వము అధికారకంగా నిర్వహించుటకు కృషి చేస్తామని రాయలసీమ జిల్లాలలో కురువలకు రాజకీయంగా ప్రాధాన్యత కలిగిస్తామని అలాగే గొర్రెల కాపరి మరణిస్తే 10లక్షలు ప్రమాద బీమా కింద చెల్లిస్తామని గొర్రెలు చనిపోతే బీమా చెల్లింపు చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్లకు నిధులు కేటాయిస్తామని అలాగే గుడికట్ల పూజారులకు జీతభత్యాలు ఇచ్చుటకు అంగీకారం తెలిపారని, కురుబలను రాజకీయంగా ప్రాధాన్యత ఇస్తామని తెలపడంతో 2024 ఎన్నికలలో పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మకు, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా పార్థసారథికి, కర్నూలు పార్లమెంట్ అభ్యర్థిగా నాగరాజుకు, రాజకీయంగా అవకాశం కల్పించాలని వారిని గెలిపించుకోవడం కురుబ సంఘము ద్వారా కృషి చేస్తామని వారు భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో బోరంపల్లి ఆంజనేయులు, నెమలివరం ఈశ్వరయ్య, నాగభూషణ్ రెడ్డి, ప్రసాద్, నాగేంద్ర, రామాంజనేయులు, నరేంద్ర, వెంకటరాముడు, రామకృష్ణ, రామకృష్ణ, తదితర కురుబ, సంఘం నాయకులు పాల్గొన్నారు. పెనుకొండకు చెందిన రాంపురం సర్పంచ్ శ్రీనివాసులను రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షునిగా కురుబ సంఘం నాయకులు ఎంపిక చేశారు. అందరూ ఆయన ఎంపికను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# 40 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

**-పార్టీలోకి ఆహ్వానించిన పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ముదిగుబ్బ మండలం చెందిన 40 కుటుంబాలు సాకే సుధాకర్ ఆధ్వర్యంలో వైసీపీకి గుడ్ బై చెప్పి పరిటాల శ్రీరామ్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ పరిటాల శ్రీరామ్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. వైసిపి లో చురుగ్గా పనిచేసే సాకే సుధాకర్ ఆ పార్టీలో ఈమడలేక తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. వైసీపీలో ఎంత కష్టపడి పని చేసిన గుర్తింపు మాత్రం ఉండదు అన్నారు. ఇప్పటికైనా అర్థం చేసుకొని ఆ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో పార్టీలో చేరిన వారికి మంచి గుర్తింపు ఉంటుందని ఇప్పుడున్న ఎన్నికలలో టిడిపి జనసేన బలపరిచిన ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ కు చెందిన పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్డికి భారీషాక్...

**-వైసీపీకి గుడ్బై చెప్పి బీజేపీలోకిచేరిన ప్రధానఅనుచరులు కోటిబాబు దంపతులు**

**-ఆదేవిధంగా సామాజిక వేత్త గడ్డం రాజగోపాల్ యాదవ్ కూడా..**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి బారీషాక్ తగిలింది. ఒక్కొక్కరు ఎమ్మెల్యే ప్రధాన అనుచరులంతా ఆయనకు వీడ్కోలు పలికి ఇతర పార్టీల్లోకి చేరడంతో వైసీపీ శిబిరంలో తీవ్ర ఆందోళన మె దలైంది. ప్రదానంగా నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం అటు బీజేపీ, ఇటు టీడీపీలోకి చేరుతుండటంతో వైసీపీఉక్కిరిబిక్కిరవుతుంది. ఇప్పటికే బలమైన నాయకులు పార్టీలోకి చేరగా తాజాగా మంగళవారం కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్, టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్రెడ్డి ఆధ్వర్యంలో కేంద్రమంత్రి విజయ్కుమార్సింగ్ సమక్షం లో బత్తలపల్లికి చెందిన కురుబ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కోటి సూర్యప్రకాశ్బాబు, ఆయన సతీమణి,బత్తలపల్లిజడ్పీటీసీ కోటిసుద ఆయన సోదరులు ఎంపీటీసీ కోటినరేశ్, ఉపసర్పంచ్ కోటిగోపీనార్లతో పలువురు బీజేపీ పార్టీలోకి చేరారు. కోటి కుటుంబానికి బత్తలపల్లి మండలంలో బలమైన వర్గం ఉంది. వీరికి చేరికతో బతలపల్లిలో బీజేపీ బలం అమాంతం పుంజుకోగా వైసీపీకి ఓటు బ్యాంకుకు బారీగా గండిపడినట్టు అయింది. అదే విధంగా ముదిగుబ్బ మండలంలో సామాజికవేత్త గడ్డంరాజగోపాల్ యాదవ్ తమ అనుచరవర్గంతో కేంద్ర మంత్రి సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈయనకు కూడా నియోజకవర్గంలో పేదలకు ఆర్థికసాయం చేయడం గొర్రెకాపరులకు, రైతులకు తమవంతు ఆర్థికసాయం అందిస్తూ నియోజవర్గంలో తనకంటూ ఒకప్రత్యేకతను చాటుకుంటు వస్తున్నారు. ఈయన రాకతో ముదిగుబ్బ మండలంలో ఓ సామాజికి వర్గంపూర్తిగా బీజేపీకి మద్దతుపలికే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఇదే కాకుండా ఎమ్మెల్యేసామాజిక వర్గానికి చెందిన శ్రీనివాసరెడ్డి కూడా ఎమ్మెల్యేకు గుడ్బై చెప్పి బీజేపీలోకి చేరడానికి అన్నిఏర్పాట్లు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత తో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సర్వేశ్వరి , ఉపాధ్యాయులు అభినందించారు. ప్రిన్సిపాల్ సర్వేశ్వరీ మాట్లాడుతూ పాఠశాల టాపర్స్ బి అభినయ (569) ,నక్షత్ర (556), ఎం అంకిత(511) ఉత్తమ ప్రతిభ కనబరిచినట్టు ఆమె తెలిపారు. మంగళవారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తమ కళాశాలలో విద్యార్థులకు స్వీట్ పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు.

# 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వైసిపి ప్రభుత్వం వైసీపీ నాయకులు అరాచకాలను భరించలేక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గోరంట్ల మండలం నుండి 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లో చేరారు. సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల సీనియర్ నాయకులు సుబ్బారెడ్డితో పాటు మరో 100కుటుంబాలు పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ నియోజకవర్గ పరిశీలకులు నరసింహ రావు సమక్షంలో వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారందరికి సవితమ్మ సాదారంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి

# టిడిపిలోకి పలువురి చేరిక



**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, ప్రస్తుత వార్డ్ మెంబర్ రాజగోపాల్ రెడ్డి, పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీతోనే న్యాయం జరుగుతుందని భావించి టీడీపీ పార్టీలోకి చేరిన వైసిపి పార్టీ నాయకులు బడుగు బలహీన వర్గాలకు అందరికీ న్యాయం జరిగేది ఒక తెలుగుదేశం పార్టీలోనేనని వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎస్ఎన్ గోవిందరెడ్డి, మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ, మిట్టపల్లి సర్పంచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సజ్జ కంట రంగనాథ స్వామి రథోత్సవం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని గుడిపల్లి గ్రామంలో వెలిసిన సజ్జకాండ రంగనాథ స్వామి వారోత్సవాలు భాగంగా మంగళవారం రథోత్సవం అంగరంగ వైభవంగా ఆలయం ధర్మకర్తలు అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో వేద పండితులతో హెూమాలు ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణతో ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి రంగనాథ స్వామి తేరును గ్రామంలోని భక్తాతలు భక్తిశ్రద్ధలతో ముందుకు లాగుతూ గోవిందా గోవిందా అంటూ నామస్మరణంతో ముందుకు సాగారు. తేరు ఉత్సవ కార్యక్రమంలో మహిళలు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్తలు, అర్చకులు, భక్తాదులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్ఐ మురళీకృష్ణ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఉషశ్రీకు మద్దతుగా ఎన్నికల ప్రచారం



**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలంలోని కోడిగిన హళ్లి పంచాయతీ లో బిందు నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ మరియు ఎంపీ అభ్యర్థి శాంతమ్మకు మద్దతుగా ఎంపీటీసీ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి ఉష శ్రీ చరణ్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం జగనన్న ఎంపిక చేశాడని.. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరాడు. అలాగే నిరుపేదలకు సంక్షేమం కావాలంటే కేవలం సీఎం జగన న్నతోనే సాధ్యము న్నారు. పెనుగొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి కి అవకాశం కల్పించాలని రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలపరిస్తే పేదలకు మరిత మేలు చేకూరుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాభిమానంతో పురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి గెలుపు ఖాయం

### – నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి

మడకశిర మేజర్ న్యూస్ : పురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథిజరగబోవుఎన్నికల్లో రాజాభిమానంతో అత్యధిక మెజార్టీతో గెలపొంతారని నియోజకవర్గం సమన్వయ కర్త గుండుమల స్వామి ఆశా భావం భావం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రం పుట్టపర్తిలో పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి నామినేషన్ వేస్తున్న నేపథ్యంలో గుండుమలు తిప్పే స్వామి సంఘీభావంగా తరలి వెళ్లారు. తొలుత జిల్లా కేంద్రంలోని గణేష్ కూడలి నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి వెంట నడిచి నామినేషన్ దాఖలు లో పాల్గొన్నారు. వీరి వెంట జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు

మడకశిర మేజర్ న్యూస్ : ఎన్నికల బరిలో నిలబడ నున్న అభ్యర్థులు మంగళ వారం ఐదో రోజు ఐదు మంది అభ్యర్థులు తమన నామినే షన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌరీ శంకర్ కు అందజేశారు.ఇందులో బాగంగానే వైకాపా తరపున ఈరలక్కప్ప,రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున పరదేశన్న గారి హనుమంత రాజు,స్వతంత్ర అభ్యర్థులుగా ఆర్జి పవిత్ర,గురుమూర్తి, కరిని నింగప్ప లు నామినేషన్ దాఖలు చేసుకున్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకువెళ్తున్న కందికుంట యశోదాదేవి



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని 33వ వార్డులో మంగళ వారం కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ గెలుపు కోసం సతీమణి కందికుంట యశోద దేవి వార్డు లోని ప్రతి ఇంటి తలుపు తడుతు ఓటర్లని అప్యాయంగా పలకరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్య ర్థించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు నారా చంద్ర బాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ భవిష్యత్ గ్యా రెంటీ మినీ మేనిఫెస్టో ఆరు అంశాలను ప్రజలకు వివరించారు. కదిరి తెలుగుదేశం పార్టీ -జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజా సమస్యల పరిష్కరిస్తారని, ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటారని వివరిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయ కులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఒరువాయి గ్రామం సానేవారిపల్లికి చెందిన చింతలమ్మ అనా రోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడిపి యువ నాయకులు సతీష్ చౌదరి కదిరి టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆదే శాలు మేరకు మృతుని స్వగృహం కు వెళ్లి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తక్షణ సాయంగా 5 వెలు రూపాయలు అందిం చారు. కుటుంబానికి అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. టీడిపి నాయకులు రమణా రెడ్డి, దేవేంద్ర గౌడ్, నాగి రెడ్డి, కరుణాకర్ నాయుడు, ఆంజనే యులు, యల్లప్ప, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కదిరి, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండల పరిధిలోని సానే వారి పల్లి కి చెందిన చింత లమ్మ మృతి చెందారు. కదిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ ఆదేశాల మేరకు నల్లచెరువు మాజీ సర్పంచ్ రవి కుమార్ రెడ్డి రూ.10వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో నరసింహ రెడ్డి, వెంకట రెడ్డి, చెన్న కేశవ రెడ్డి, రెడ్డిప్ప రెడ్డి ఆనంద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే టీడీ నాగరాజు రెడ్డి..

### – ఏఐసిసి సభ్యత్వానికి రాజీనామా – వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా.. మాజీ ఎమ్మెల్యే



నల్లమాడ, మేజర్ న్యూస్ : పూర్వపు నల్లమాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యు లు టిడి నాగరాజా రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి, ఏఐసీసీ కి రాజీనామా చేసినట్లు ఆయన మంగళవారం మండలంలోని రెడ్డిపల్లి లోని వారి స్వగృ హంలో వెల్లడించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రభం జనంలో తెలుగు దేశం పార్టీ తరపు న అప్పట్లో నల్లమాడ నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ ఆగిసం వీరప్ప పై 40 వేల పైచిలుకు ఓట్లతో మెజార్టీ సాధించి విజయం పొందారు. అనం తరం రాజకీయ పరిణా మాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీని వదిలి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలోకి అప్పటి మంత్రి రఘువీరారెడ్డి సమక్షంలో పార్టీలో చేరి కీలకంగా వ్యవహరిం చారు.. అనంతరం పూర్వపు నల్లమాడ నియోజక వర్గంలోనూ ప్రస్తుతం పుట్టపర్తి నియోజక వర్గంలోనూ కాంగ్రెస్ పార్టీ తరపున కీలకంగా వ్యవహరించి పార్టీ బాధ్యతలు చేపట్టి ఆ పార్టీకి సేవలు అందించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైయస్ఆర్సీపీ పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు వివరించారు. మండ లంలోని సీనియర్ నాయకుల తోపాటు పలువురు వైఎస్ ఆర్సిపి నాయకులతో కలిసి ఆయన రెడ్డి పల్లి లో తన రాజీనామా లేఖను ఏఐసిసి ప్రెసిడెంట్ షర్మిల రెడ్డికి పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఆ పార్టీకి తన వ్యక్తిగత కారణాల వలన రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో పులి వెందుల లోని ఇడుపులపాయలు చేరి పార్టీ బాధ్యత లు చేపట్టి పార్టీ గెలుపు కోసం కృషి చేయ నున్నట్లు వివరించారు. పుట్టపర్తి నియోజక వర్గ శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయడానికి తన వంతు చేయనున్నట్లు నాయకులు కార్య కర్త లు కలిసి ప్రచారం చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపా ధ్యక్షులు దొన్నికోట నరసింహులు, వ్యవసాయ సలహా సంఘం సభ్యులు కురుమల రవిచంద్ర రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, వంకర కుంట సర్పంచ్ కుళ్లాయప్ప, ఓబిరెడ్డి, కురమాల హబీబుల్లా, రవిచంద్ర, లక్ష్మీపతి రెడ్డి, ఎర్ర సూరి, నాగప్ప, హరి ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి తదితరులు ఉన్నారు.

## నిర్మాణాత్మకంగా ఆలోచనచేసే పార్టీలకు మద్దతు ఇవ్వండి

### – ముస్లిం సమాజానికి మంచి చేసిన పార్టీ టిడిపి – ఎన్నికల ప్రచారంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో ప్రజల కోసం నిర్మాణాత్మకంగా కృషి చేసే పార్టీలకు ప్రజలు మద్దతిచ్చి గెలిపించాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పిలుపు నిచ్చారు. కదిరి రూరల్ మండలంలోని బ్రాహ్మ ణపల్లి పంచాయతీలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ మంగ ళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుల మతాల మధ్య రెచ్చగొట్టే విధంగా మాట్లాడు. తున్నారని, ఇది ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. మతో న్మాద రెచ్చగొట్టి చర్యలకు పాల్పడు తున్నారని మతసా దసవాదులను పూర్తి స్థాయిలో వ్యతిరేకిం చాలన్నారు. హిందూ ముస్లింలు బాగుండా లని ఆలోచన వైసిపికి లేదన్నారు. కుల మతాలను రెచ్చగొట్టి ఎన్నికల్లో పబ్బం గడపాలని చూస్తున్నా రనీ ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 55 బిల్లులకు వైసీపీ మద్దతు ఇచ్చింది వాస్తవం కాదా ముస్లిం సమా జానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లింలకు వ్యతిరేకంగా ప్రవేశ. పెట్టిన బిల్లులు కాదని దేశ హితానికి పని కొచ్చేటువంటి బిల్లు లని తెలిపారు. త్రిపుల్ తలాక్, సీఏఏ బిల్లులు ముస్లింలకు ఇబ్బం దులు తెచ్చిన పరిస్థి తులు లేవన్నారు. ఓటర్లందరికి విజ్ఞప్తి చేస్తున్నాం నిర్మాత్మకంగా ఆలోచించే పార్టీలకు మద్దతు తెల పాలన్నారు. ముస్లిం సమాజానికి మంచి చేసిన పార్టీ టిడిపి పార్టీని హిందూ, ముస్లింలు బాగుండాలని ఆలోచన వైసిపికి లేదన్నారు. ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా స్పష్టంగా తెలిపింది మతోన్మాద చర్యలకు పాల్పడిన వారిపై పోటీ చేయకుండా నిషేధి స్తామని ఈ విషయంపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామ న్నారు. గత ఎన్నికల్లో 25 ఎంపీ సీట్లు ఇస్తే ప్రత్యేక హొదా తెస్తామన్న జగన్ మోహన్ రెడ్డి ఆ హామీ ఏమైందని ప్రశ్నిం చారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశాం..మళ్లీ ఓటు వేసి ఆశీర్వదించండి..



తనకల్లు, మేజర్ న్యూస్:రాష్ట్ర అభివృద్ధి తోపాటు నవరత్నాల ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అందించి అభివృద్ధి దశగా పయ నిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరో సారీ ఆశీర్వదిం చాలని కదిరి వైఎస్ ఆర్సీపీ మాజీ సమన్వయకర్త ఇస్మాయిల్, కదిరి వైఎస్ఆర్సీపీ నాయకులు సాదత్ అలీఖాన్ లు పేర్కొన్నారు. మండల పరిధి లోని కోటపల్లి పంచా యతీ రామప్పకుంట తండా, దేవలం తాండా, ఎనుగుండు తండా, నడిమి తండా, మరాల పల్లి గ్రామా లలో మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఎస్ఎండి ఇస్మాయిల్, సాదత్ అలీ ఖాన్ లతో పాటు మండల నాయ కులు ప్రచారం నిర్వహించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ ఆర్సీపీ ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ లను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల కన్వీనర్ మధు సూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు కొక్కంటి శ్రీనివాసులు నాయు డు, కొండా మల్లికార్జు న, అశోక్ వర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ మహిధర్ రెడ్డి, మాజీ కన్వీనర్ బైక్ భాస్కర్ రెడ్డి, కదిరి ఎంఐఎం అసెంబ్లీ ఇన్చార్జ్ అక్బర్ ఖాన్, సంజీవ రెడ్డి దేశాయి, జేఏసీ కన్వీనర్ హేమ శేఖర్ రెడ్డి, సర్పంచ్ మునే నాయక్, జనార్ద న్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, సర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూల శీన, చలపతి, సిద్ధారెడ్డి, శేఖర్ రెడ్డి, రెడ్డి పీరా, సచివాలయ కన్వీనర్ శివశంకర్ రెడ్డి, తాహిర, శ్రీరాము లు, బాబా ఫక్రుద్దీన్, కొండయ్య, సుబహాన్, రమణారెడ్డి, వెంకట రమణ, రూపేష్ రెడ్డి, గౌస్ పీర్, నజీర్ భాష, తబ్రేజ్, బిఎస్ తబ్రీజ్, బైక్ విమల, కదిరి యువ నాయకులు నౌషాద్, సైజు ఖాన్,ఇమ్రాన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అట్టహాసంగా వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప నామినేషన్ దాఖలు..

## - జనసంద్రమైన మడకశిర - అభ్యర్థులను గజమాలతో సత్కరించిన వైకాపా శ్రేణులు

**మడకశిర మేజర్ న్యూస్ :** వేలాదిమంది పార్టీ శ్రేణులు, కార్యకర్తలు వెంటరాగా వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప మంగళవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. అభ్యర్థి నామినేషన్ కు నియోజకవర్గ వ్యాప్తంగా వయోభేదం లేకుండా తండోపతండాలుగా తరలి రావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో అత్యుత్సాహంపెల్లుబుకింది. తమ పార్టీ అభ్యర్థి నామినేషన్కు అందరికన్నా ముందుగా వెళ్లాలన్న తపనతో వేలాదిమంది జనం తరలి రావడంతో మడకశిర జనసంద్రంగా మారింది. విశేష సంఖ్యలో ఉదయం నుండే జనం మడకశిరకు ద్విచక్ర వాహనాల్లో, కార్లు, బస్సుల్లో చేరుకోవడంతో పట్టణం కిటకిటలాడుతు జనం సునామీల పోటెత్తారు. భానుడి భగభగలను సైతం ఖాతరు చేయకుండా అధిక సంఖ్యలో జనం చేరుకోవడం తో కాలు తీసి కాలు కదుప లేని స్థితిలో వుంటున్న ఉప్పొంగిన అభిమానం, ఆనందంతో, అభ్యర్థులకు నీ రాజనాలు పట్టారు. పార్టీ అభ్యర్థులు ఈర లక్కప్ప, నామినేషన్ దాఖలుకు ఎంపీ అభ్యర్థి శాంతమ్మ వెంట రాగా జన సమ్మేహంతో పట్టణంలో ని వాల్మీకి కూడలి నుండి ప్రదర్శనతో కూడి భారీ జనసందోహం నడుమ ర్యాలీ వస్తు ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం వరకు





విచ్చేసారు. ర్యాలీగా వస్తున్న తమ ఆత్మీయ అభ్యర్థులకు పార్టీ శ్రేణులు భారీ గజమాల తో సత్కరించారు. ఈ సంద ర్భంగా అభ్యర్థి ఈర లక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మలు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యద ర్శి గోవర్ధన్ రెడ్డి ,జిల్లా నాయ కుడు, మాజి జెడ్పిటిసి జిబి శివకుమార్, అమరాపురం సర్పంచ్ వాగస్‌లు కాలిబాటన నడుస్తూ ప్రజలు కార్యక ర్తలతో మమేకమవుతూ ఆత్మీయంగా పలకరి స్తూ ముందుకు సాగిపోతూ ఉండ గా అడుగడుగును అభిమా నులు నిరాజాలను పలుకు తూ ముందుకు సాగి పోతుం డగా తమ అభిమాన నేతలు దాల్మిల్ రవి శేఖర్ రెడ్డి,జిబి శివకుమార్, వాగేష్,అనంత రాజు ,కాంతరాజు, లను ఒక్కసారిగా అభిమాను లు తమ భుజాలపై ఎక్కించు కొని అత్యుత్సాహంతోగంతు లేసుకుంటూ ముందుకు వెళ్ల డం అందరి ప్రత్యేకంగా ఆకర్షించింది. అనంతరం అభ్యర్థి ఈరలక్కప్ప ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి గోవర్ధన్ రెడ్డి , జిబి శివకుమార్, అనంతరాజు ,పుట్టకామప్ప లతో కలిసి చేరుకొని రెండో సెట్ నామినేషన్ పత్రాన్ని ఆర్ ఓ అధికారి గౌరీ శంకర్‌కు అందించారు. నామినేషన్ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్ ,పార్టీ పరిశీలకులు అశోక్ కుమార్, ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకుడు రంగేగౌడ్ , నియోజకవర్గం వర్గం పరిధిలోని వివిధ శాఖల కార్పొరేషన్ డైరెక్టర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


## నామినేషన్‌కు వచ్చిన టిడిపి జన సునామీని చూసి

# కొంతమందికి నిద్ర పట్టి ఉండదు : గుమ్మనూరు ఈశ్వర్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ఎడ్డీయే అభ్యర్థిగా గుమ్మనూరు జయరాం సోమవారం జనసునామీతో నామినేషన్ దాఖలు చేయడం చూసి ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డికి నిద్ర పోయిండడు అని మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ సెటైర్లు వేశారు. పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలుగు తమ్ముళ్లుతో ఆయన సమీక్షిం చారు. ఈనెల 25న వైసీపీ అభ్యర్థి వై వెంకట్రామిరెడ్డి నామినేషన్కు జన సమీకర ణకు నాలుగు నియోజకవర్గాల నుంచి జనంను పోగుచేస్తున్నారని ఎద్దేవా చేశారు. జనబలం చూపించుకునేందుకు ఎమ్మిగనూరు, ఆదోని, ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గాల నుంచి జనం వచ్చేలా ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిసిందని చురకలంటించారు. గుమ్మనూరు జయరాం, ఆయన కుటుంబ సభ్యులుపై అ పోహలను నూరి పోశారని, నామినేషన్కు తరలివచ్చిన జనంతో ఆ అపోహలను ప్రజలు విశ్వసించలేదని తేలిపోయిందన్నారు. గుంతకల్లు అసెంబ్లీ సెంటి



మెంట్... పెద్దాయన అక్కడ సీఎం కావాలంటే ఇక్కడ గుమ్మనూరు జయరాం విజయం సాధించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో మేము ఉన్నప్పుడు నవరత్నాలుతో అందరికీ మేలు జరుగుతోందని భ్రమపడ్డామన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందజేస్తామన్నారని మురిసిపోయామన్నారు. ఇప్పుడు ప్రచారం వెళ్తుంటే ఎన్నోచోట్ల ఎంతోమందికి అర్హత ఉన్నా పింఛన్లు తొలగించడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. భయ పడవద్దండి.. మీకు అండగా నేనుంటానని అభయం ఇచ్చారు. 17 రోజులు మీరు కష్టపడి గుమ్మనూరు జయరాంను ఎమ్మెల్యేగా గెలిపించండని కోరారు. తర్వాత ఐదేళ్లు మీ స్థానికల్లో నేను కష్టపడి మిమ్మల్ని నేను గెలి పించుకుంటానని హామీ ఇచ్చారు. నామినేషన్కు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసంద్రమైన కూడేరు...

# అట్టహాసంగా రథోత్సవం..

- సంగమేశ్వర స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తజనం..
- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన సిఐ శివరాముడు



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు చేకూరుతాయన్న ప్రగాఢ విశ్వాసంతో భక్తులు కూడేరుకు తండోపతండాలుగా తరలివచ్చారు. మండలంలోని గ్రామాలతోపాటు అనంతపురం సత్యసాయి జిల్లాలు, కర్ణాటక రాష్ట్రంలోని కూడా భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో శివ రాముడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. తోపులాటకు ఆస్కారం లేకుండా మడుగుతేరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం వేకువజాము నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర జలాలు, సుగంధ పుష్పాలతో అభిషేకం గావించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ఈవో రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# జగన్ అస్తవ్యస్త పాలనతో రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కి వెళ్ళింది..

## - టిడిపి ఎంపీ అభ్యర్థి పార్థసారథి..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** జగన్మోహన్ రెడ్డి అస్తవ్యస్త పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో 25 సంవత్సరాలు వెనక్కి వెళ్లిం దని హిందూపురం పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అభ్యర్థి పార్థసారథి పేర్కొన్నారు. మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ అనంతరం పార్థసారథి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలపాటు రాష్ట్రంలో నియంత



లాగా పరిపాలన సాగించారని, రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నాశనం చేశాడన్నారు. జగన్మోహన్ రెడ్డి తన పాల నలో తన అభివృద్ధిని చూసుకున్నాడు తప్ప ప్రజల అభివృద్ధి గురించి పట్టించుకోలే దన్నారు. అనంతపురం జిల్లా కు 2017 -18లో రావాల్సిన ఇన్పుట్ సబ్సిడీ మంజూరు కాలేదని, అనంతపురం జిల్లాలో హంద్రీనీవా ప్రాజెక్టును దివంగత ఎన్టీ రామారావు ప్రారంభిస్తే చంద్రబాబు నాయుడు పూర్తి చేశాడన్నారు. జిల్లాలో గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి రిజర్వాయర్లు చంద్రబాబు పాలనలో నిర్మితమ య్యా యని, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక హంద్రీనీవా పై ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. వజ్రాయుధం అనే ఓటు ద్వారా ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పార్థసారథి పిలుపుని చ్చారు. మన భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబునాయుడు లాంటి విజన్ ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రానికి 13 లక్షల కోట్ల అప్పులు ఉన్నా యని, వాటిని తీర్చడం చంద్రబాబు వల్లే సాధ్యమవుతుందన్నారు. జనసేన, బిజెపి పార్టీల సహకారంతో దుర్మార్గుడిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవిత, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

## రాకెట్ల సుంకులమ్మదేవి సన్నిధిలో..
### ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో వెలసిన శ్రీ సుంకులమ్మ దేవి రథోత్సవాన్ని పురస్కరించుకొని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళవారం వై విశ్వేశ్వర్ రెడ్డి ఆలయ సన్నిధికి చేరగా ఆయన పేరు మీద అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆయనకు అర్చకులు అమ్మవారి ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రం తో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులతో పాటు యావత్ ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు వై. విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీనివాసులు నామినేషన్‌కి పెద్ద సంఖ్యలో తరలిరండి
### -ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి అంజి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులు నామినేషన్ సందర్భంగా కూటమి కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి అంజిబాబు పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి మీరు, మీ గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం, జనసేన, బీజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వేలాది మంది తరలివచ్చి కూటమి అభ్యర్థి నామినేషన్ మహోత్సవము మునుపేన్నడు ఎవరికి రానంత విధంగా ఈ నామినేషన్ మహోత్సవం ఉంటుందన్నారు. నేడు ఉదయం 10 గంటలకు ఆర్అర్బి గెస్ట్ హౌస్‌నుండి లక్ష్మి బుధవారం మీదుగా వినాయక సర్కిల్ ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ వేస్తారని తెలిపారు.

## నామినేషన్ల కార్యక్రమానికి రండి తరలి రండి.. ఆశీర్వదించండి
### - కాల్వ శ్రీనివాసులు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం నుండి శాసన సభ్యులుగా కాల్వ శ్రీనివాసులు పోటీ చేస్తూ నేడు అనగా 24-04-2024 తేదిన నామినేషన్ వేయబోతున్నారు. కావునా ఈ నామినేషన్ కార్యక్రమానికి మీరు, మీ గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వేలాదిగా తరలివచ్చి నామినేషన్ మహోత్సవాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతూ మీకు సాదర స్వాగతం పలుకుతున్నామని మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి తెలిపారు.

## నామినేషన్ల కార్యక్రమానికి తరలిరండి



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** నేడు అనంతపురం పార్లమెంట్ సభ్యులుగా అనంతపురంలో శంకర్ నారాయణ నామినేషన్ వేస్తున్నారు. మరియు మెట్టు గోవింద రెడ్డి రాయదుర్గం నియోజకవర్గం నుండి శాసన సభ్యులుగా పోటీ చేస్తూ 25-04-2024 తేదిన నామినేషన్ వేయబోతున్నారు. కావునా ఈ నామినేషన్ కార్యక్రమానికి మీరు, మీ గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వేలాదిగా తరలివచ్చి నామినేషన్ మహోత్సవాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతూ మీకు సాదర స్వాగతం పలుకుతున్నామని జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి తెలిపారు.

## సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగు నింపడం ఖాయమని పార్టీ నాయకులు వెంకటనారాయణ, రఘురామయ్య పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ సదాశివన్ కాలనీలో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సదాశివన్ కాలనీలో నివాసముంటున్న 250 కుటుంబాలకు టిడిపి కూటమి అధికారంలోకి వస్తేనే ఇళ్ల పట్టాలు ఇప్పించి, కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేష్ నాయక్, పోతన్న, నారాయణప్ప, బాబావలి, లక్ష్మీ నాయక్, నాగరాజు, రామాంజనేయులు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 10కుటుంబాలు వైసీపీలోచేరిక



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని ఆపిలేపల్లి గ్రామంలో టీడీపీ నుండి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి 10కుటుంబాలువారు వైసీపీ పార్టీలో చేరినారు. గ్రామ సర్పంచ్ హసీనాబీ ఆతావుల ఉపసర్ప రవి,ఎంపీటీసీ కేంజమ్మ చంద్ర వైసిపి నాయకులు మరిస్వామి హాజీ సబ్ ఆధ్వర్యంలో 10 కుటుంబాల వారు మంగళవారం ఉదయం కళ్యాణ్ దుర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారిరంగయ్య కార్యాలయంలో వైసీపీ తీర్థాన్ని పెంచుకున్నారు. టీడీపీ పార్టీకి చెందిన పూజారి తిమ్మారాజు, నరసప్ప గారి వన్నూర్ స్వామి, తిమ్మయ్య, తిప్పయ్య, కొల్లప్ప, బోయమోహన్, రామాంజనేయులు కురుబ రాజశేఖర్ల కుటుంబాల సభ్యులు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.

## నేడే కాల్వ శ్రీనివాసులు నామినేషన్



**రాయదుర్గం, మెజర్ న్యూస్ :** రాయదుర్గం తెలుగుదేశం అభ్యర్థి మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు నామినేషన్ మంగళవారం వేసుకున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. తెలుగుదేశం అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు నామినేషన్ కు భారీ సంఖ్యలో ప్రజలు వస్తున్నట్లు మండల కన్వీనర్ హనుమంత రెడ్డి తెలిపారు. కాల్వ శ్రీనివాస్ నామినేషన్ కు ప్రజలందరూ, పార్టీ నాయకులు హాజరుకావాలని రాయదుర్గం తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది. నామినేషన్ పర్వం ప్రారంభం కావడంతో పోలీస్ యంత్రాంగం గట్టి బంధ బస్సు నిర్వహించారు.

## రథోత్సవంలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్ట గోవిందరెడ్డి చదువు గ్రామంలో ఉమామహేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దుర్గం ప్రజల సుభిక్షంగా ఉండాలని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం ప్రజలకు సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రజలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ టీచ్ పాఠశాలలో ఎస్ఎస్‌సి విద్యార్థుల ప్రభంజనం

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ టీచ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎస్ ఎస్ సి 2024 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 36మందికి గాను 35 మంది 97% ఉత్తీర్ణత సాధించారు. జి అభిషేక్ 564, వై శ్రీలేష్ 556, ఆర్ ప్రతాప్ 554, కే ప్రశాంత్ 554, వి సాయి వెంకట్ 549, ఎన్ భరత్ 545, కే జగదీష్ 543, ఎల్ సిద్ధార్థ 534, హెచ్ యశ్వంత్ 530, ఎన్ అజిల్ 527, కే చంద్రశేఖర్ 525, డి సలీం 524, జి బిందు 522, జి గోవర్ధన్ 520, కే అనూష 516, ఎస్ ఆలియా 511, వి కీర్తి 510, 500 మార్కులకు పైగా 17మంది విద్యార్థులు, 400 మార్కులకు పైగా 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్కె తిమ్మారెడ్డి తెలిపారు.

## అవినీతి రహిత సమాజం కోసమే ఎన్నికల్లో పోటీ చేశా



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గానికి జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో పెనుకొండ అసెంబ్లీకి స్వతంత్ర్య అభ్యర్థిగా రాబోయే ఎన్నికల్లో అవినీతి రహిత సమాజాన్ని స్థాపించుటకై ఎన్నికల్లో పోటీ చేశానని పెనుకొండ పట్టణంలోని ఒక జర్నలి స్టుగా ఉండి సమాజంలో జరుగుతున్న అవినీతి లేని సమాజాన్ని నిర్మించడానికి పోటీ చేస్తున్నానని, కావున పాత్రికేయులు, మిత్రులు, యువత తనకు మద్దతు తెలపాలని కోరుతూ ప్రచారం నిర్వహించడానికి సహాయ సహకారాలు కావాలని, పెనుకొండ సమస్యలను పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని మహేష్ హామి ఇచ్చారు. కార్యక్రమంలో పాత్రికేయులు రామకృష్ణ, పోతులయ్య, శ్రీరాములు తదితరులు సంఘీభావం తెలిపారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి పలువురు నామినేషన్లు దాఖలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర్ రెడ్డి తరపున వైకాపా నాయకులు యంసి నాగభూషణ మరి కొంత మంది తో కలిసి మంగళవారం రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ కు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. ప్రణయ్ కుమార్ రెడ్డి తరపున పార్టీ నాయకులు ఏసీ ఎర్రి స్వామి వైకాపా నాయకులతో కలిసి రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ కు నామినేషన్ పత్రాలు అందించారు. ఉరవకొండ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా మొలక బాల రామాంజనేయులు మరి కొంతమంది ప్రతిపాదకులతో కలిసి తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ కు సమర్పించారు. బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏ. తిప్పేస్వామి, ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా కె. బి చెన్నక్క, జై భారత్ నేషనల్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా యర్రన్నగారి రామాంజనేయులు, స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా కె.బి మోహన్ తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ కు సమర్పించారు. ఐదో రోజు నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఉరవకొండ ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి చిన్నప్పయ్య



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోయే ఎన్నికలకు అన్ని పార్టీల అభ్యర్థులు నామినేషన్ వేయడానికి వేగవంతం నిర్వహించారు. అదేవిధంగా రాయదుర్గం కాంగ్రెస్ అభ్యర్థి చిన్నప్పయ్య మంగళవారం నామినేషన్ వేశారు. అనంతరం విలేకరుల తో మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అరాచక పాలన పోయి రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్యం రావాలని ఆయన అన్నారు. గత పాలకులు రాష్ట్ర ప్రజలను పీడిస్తూ వేధిస్తున్న ప్రభుత్వాలకు స్వస్తి పలకాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాయదుర్గం నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి అయినా నన్ను దుర్గం ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి రాయదుర్గం అభివృద్ధికు తోడ్పడాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం నియోజకవర్గం కి సంబంధించిన నన్ను ఆదరిస్తున్న ప్రజలకు, పార్టీ నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోమనాథ్ నగర్‌లో ఇంటింటికి టిడిపి ప్రచారం..



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : నారాయణపురం పంచాయతీ సోమనాథ్ నగర్ లో ఇంటింటికి టిడిపి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి అభ్యర్థి దగ్గుబాటి వెంకటప్రసాద్ తో పాటు టిడిపి పరిశీలకులు రమణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మొహమ్మద్, రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, స్టోర్ బాల, మునేంద్ర, విజయబాబు, హాజీ, వడ్డే హరి, వెంకటరాముడు, చలం రంగబాబు, అఖిలేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. పి ఏ బిఆర్ కు నీళ్లు ఇచ్చింది టిడిపి ప్రభుత్వంలోనే అని, ఈసారి అధికారంలోకి వస్తే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని అభ్యర్థి వెంకటప్రసాద్ పేర్కొన్నారు. స్థానికంగా నెలకొన్న మౌలిక సమస్యలు అన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## అనంతపురము అర్బన్ నియోజవర్గం అభివృద్దే ధ్యేయం

### – స్వతంత్ర్య అభ్యర్థి బిల్లా లక్ష్మి కిరణ్‌కుమార్ యాదవ్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ నియోజకవర్గం స్వతంత్ర ఎం ఎల్ ఎ అభ్యర్థి గా బిల్లా లక్ష్మి కిరణ్ కుమార్ యాదవ్ మంగళవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజక వర్గ అభివృద్దే ధ్యేయం గా, విద్యారంగం, ప్రభుత్వ ఆసుపత్రులు, ట్రాఫిక్, త్రాగునీరు, అపరిశుభ్రత, కరెంటు కష్టాలు, మురుగు నీటి కాలువలు, నిరుద్యోగం మొదలైన సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తా అని అన్నారు.

### పదవ తరగతిలో అత్యధిక మార్కుల సాధించిన

## కదిరి వేమన బాలుర పాఠశాల విద్యార్థులు

### – అభినందనలు తెలిపిన హెచ్ఎం ఎన్. లియాకత్ అలీ



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని వేమన ప్రభుత్వ బాలుర ఉన్న త పాఠశాలలో 2003-24 సంవత్సర 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులు మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎన్. లియాకత్ అలీ తెలిపారు. కే ఎం డి ఫర్హాన్ 576/600 , వి. ఏం. రహిమాన్ 560, టి. షఖిబా 533 ఉత్తమ మార్కులతో తీర్ణత సాధించారన్నారు. పాఠశాలలో మొత్తం 144 విద్యా ర్థులు పరీక్షలు రాయి గా 106 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగింద న్నారు. కాగా విద్యార్థులు అత్యధిక మార్కులు రావడానికి కృషిచేసిన ఉపాధ్యా యులు ముంతాజ్ బేగం, షాహిన్ పర్వీన్, అబ్దుల్ లతీఫ్, నజీర్ అహ్మద్, ఎం. విశ్వేశ్వ రయ్యు, జి. ధర్మారెడ్డి, మదన్మోహన్ రెడ్డి, గౌస్, ఆదినారాయణ రెడ్డి, కృష్ణ మూర్తి రాజు, నాగిరెడ్డి, పవన్, చంద్ర నాయక్, పీడీలు ఆదినారాయణ రమణ లను ప్రధానోపా ధ్యాయులు లియా ఖత్ అలీ అభినందన తెలిపారు. ప్రధానో పాధ్యాయులు లియాకత్ అలీ చేస్తున్న కృషి ని విద్యార్థుల. తల్లిదం డ్రుల సైతం అభినందనలు తెలుపుతు న్నారు.

## క్రిటికల్ గ్రామమైన కసాపురంలో పోలీసుల ఫుట్ మార్చ్

### – గుంతకల్లు డీఎస్పీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు క్రిటికల్ గ్రామమైన కసాపురంలో పోలీసులు ఫుట్ మార్చ్ చేశారు. గుంతకల్లు డీఎస్పీ జి.శివభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగిన ఫుట్ మార్చ్ తో ఎన్నికల వేళ ప్రజల్లో భరోసా కల్గింది. అనంతరం... గ్రామ సభ నిర్వహించి ప్రజలతో డీఎస్పీ ముఖాముఖి మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టామని... ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. డీఎస్పీతో పాటు కసాపురం, గుంతకల్లు రూరల్ ఎస్సైలు దుగ్గిరెడ్డి, సురేష్ బాబు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# జగన్‌తోనే రాజన్న రాజ్యం

### – వైకాపా ఎమ్మెల్యే , ఎంపి అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మ




**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రాజన్న రాజ్యం కావాలంటే జగన్ మరోసారి ముఖ్య మంత్రి కావాల్సి ఉందని మడకశిర వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ లు పేర్కొన్నారు. మంగళవారం మడకశిర పట్టణంలో భారీ జన సందోహం నడుమ తరలివచ్చి మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈరలక్కప్ప నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని అంబేద్కర్ కూడలి నుండి ప్రధాన రహదారుల గుండా భారీ జన సందోహం మధ్య ఊరే గింపుగా తరలి వస్తూండగా వైయస్సార్ కూడలిలో అభ్యర్థులను గజమాలతో పార్టీ శ్రేణులు సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్స రాలలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చి న అన్ని హామీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఏ ముఖ్య మంత్రి చేయని విధం గా రైతాంగానికి మేలు చేస్తూ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని పేర్కొన్నా రు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు సైతం ఇంటి వద్దకే అందించిన అలాంటి ముఖ్య మంత్రి మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మన ప్రజలపైనే ఉందన్నా రు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే మడకశిర నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను జగ న్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు ని పోయి పరిష్కారం చేయ డంతో పాటు, నిరుద్యోగ యువతీ యువకులకు స్థానికంగా ఉపాధి అవకా శాలు కల్పించ డానికి ప్రత్యేక కృషి చేస్తానని తెలియ జేశారు. నియోజకవర్గంలోని రైతాంగానికి అవసరమైన సాగునీరు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటా నని తెలిపారు. నియోజ కవర్గాన్ని అన్ని విధాల అభి వృద్ధి చేస్తానని అందుకోసమే ఈ నియోజకవర్గం లోని ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థులు ఇరువు రు అభ్యర్థించారు. తెలుగు దేశం పార్టీ తప్పుడు వాగ్దానా లతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నారని అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సత్య సాయి జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్, పార్టీ పరిశీలకులు అశోక్ కుమార్, ప్రసాద్ రెడ్డి,రోళ్ళ జడ్పిటిసి అనంతరాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి, శివకుమార్, గోవర్ధన్ రెడ్డి రంగే గౌడ్ ఐదు మండలాల్లో చెందిన వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, ఎంపీపీలు జడ్పీటీసీలు వైకాపా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## ఎన్డీఏ కూటమిని గెలిపించుకుందాం.. ఎస్సీ వర్గీకరణ సాధించుకుందాం

### – ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటి చైర్మన్ బీసీఆర్ దాస్..

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి గెలుపు... మాదిగల గెలుపుగా భావించాలన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు వచ్చే ఎన్నికల్లో మాదిగలందరు రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన (ఎన్డీఏ)కూటమికి ఓటు వేసి గెలిపించుకుని ఎస్సీ వర్గీకరణ సాధించుకుందామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటి చైర్మన్ బీసీఆర్ దాస్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జాతి ప్రయోజనాల కోసంమందకృష్ణ రాష్ట్రంలో ఎన్డిఏ కూటమికి మద్దతు ఇచ్చారన్నారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా పోరాడుతున్న మందకృష్ణకు ప్రతి మాదిగ సోదరుడు అండగా నిలవాలన్నారు. అయితే ఓనమాలు రాని కనీసం వెంట పది మంది కార్యకర్తలు నడవని కొమ్మురి కనకరావు వైసీపీకి కొమ్ము కాస్తూ వారు ఇచ్చే డబ్బులకు ఆశపడి మందకృష్ణ మాదిగను పదే పదే విమర్శించడం సిగ్గుచేటన్నారు. కనకరావుకు మాదిగలపై చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్ల వైసీపీ పాలనలో అంబేద్కర్ విదేశీ దీవెన పథకాన్ని జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంగా మార్చినప్పుడు, ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు వేల కోట్లు దారి మళ్లించినప్పుడు, 32 రకాల ఎస్సీ సంక్షేమ పథకాలు రద్దు చేసినప్పుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఎందుకు అడగలేకపోయారని ప్రశ్నించారు. మాదిగ నాయకులు రాజకీయ పార్టీలను ఎదిరించి ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం మందకృష్ణ విమర్శిస్తే వైసీపీ వాళ్లు డబ్బులు ఇస్తారని చిల్లర డబ్బులకు ఆశపడి విమర్శిస్తే మాదిగ జాతి కొమ్మూరి కనకరావు లాంటి వ్యక్తులను సహించదని బీసీఆర్ దాస్ హెచ్చరించారు.

## సొంత ప్రయోజనాల కోసమే ఏపీలో ఎన్డీఏ కూటమికి మందకృష్ణ మద్దతు

### – పేదల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుందాం..

### – ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఊసురుపాటి బ్రహ్మయ్య పిలుపు..

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** తన సొంత ప్రయోజనాల కోసమే మందకృష్ణ ఏపీలో బీజేపీ, టిడిపి, జనసేన (ఎన్డీఏ) కూటమికి మాదిగ జాతిని తాకట్టు పెట్టి ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేసి గెలిపించాలని చెబుతున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ విమర్శించారు. మంగళవారం ఆయన అనంతపురము నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలసి విలేకరుల సమావేశం లో మాట్లాడారు. దేశంలో దళిత,మైనారిటి వర్గాలకు ప్రమాదకరంగా మారిన బీజేపీకి మద్దతు ఇచ్చి మందకృష్ణ మాదిగలను మనువాదం వైపు తీసుకెళ్తారా .... అంబేద్కర్ వైపు తీసుకెళ్తారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. విజయవాడలో మందకృష్ణ మీటింగ్‌లు పెడితే చంద్రబాబు తన్ని హైదరాబాద్‌కు తీసుకెళ్లారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశం కూడా పార్లమెంట్ పరిధిలో ఉందని, అక్కడ పరిష్కరమైతే ఏపీలో అమలు చేస్తామని సీఎం జగన్మోహన్‌రెడ్డి చెప్పారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవరాల్లోనూ ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్‌సీపీ గెలుపు కోసం పనిచేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ డా.సి.తిరుపాలు, జిల్లా అధ్యక్షులు మెచ్చిరి జయప్రకాష్, జిల్లా నాయకులు ఓబిలేసు, సాకే గురమూర్తి, కల్పన, పాండురంగప్ప, మందల ఫక్కీరప్ప, బాబు, అనిల్, రామాంజి, తిప్పేస్వామి, చెలిమప్ప, చాంద్‌బాషా, రామన్న పాల్గొన్నారు.





## రాధాస్వామి స్కూల్లో కిడ్స్ కాన్వొకేషన్ ట్రెడిషన్

### విద్య ప్రోత్సాహక ధ్రువీకరణ పత్రాలు పంపిణీ

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్తి రాధాస్వామి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మంగళవారం నాడు కిడ్స్ కాన్వకేషన్ ట్రెడిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిడ్స్ కాన్ఫిగరేషన్ ఎడిషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ రాజు పాల్గొన్నారు. చదువుల తల్లి సరస్వతి దేవికి పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో ప్రతివిద్యార్థి ఇష్టంగా చదువుతూ ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. పట్టణాల్లోని కార్పొరేట్ స్థాయి విద్యను గ్రామీణ ప్రాంతాల్లో అందించేందుకు రాధాస్వామి విద్యాలయం ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుండి సేవాభావాన్ని, మహిళలను, పెద్దలందరి గౌరవించడం అలవర్చుకోవాలన్నారు. సంస్కారం, విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించేలా బోధనా పద్ధతులను కొనసాగిస్తామన్నారు. అనంతరం పిల్లలందరికీ కాలిఫికేషన్ దుస్తులలో విద్యార్థులకు ప్రోత్సాహ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మారుతి, లక్ష్మణమూర్తి, రంగనాయకులు, హనుమంతరాయుడు, దిలీప్ కుమార్, ఉమాదేవి, హరిత, వినీల, ఉమావతి, కల్పన, మౌనిక మంజునాథ్, మహబూబ్ బాషా మంజునాథ్, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్ హనుమాపురం వాలంటీర్లు రాజీనామా జగనన్న కోసమే



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** జగనన్న సీఎం కావాలనే ఆకాంక్షతో కణేకల్లు మండలంలోని ఎన్. హనుమాపురం గ్రామానికి చెందిన 9 మంది వాలంటీర్లు మంగళవారం తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. వాలంటీర్లు సీ. తిమ్మప్ప, లాల్ మోహన్, ఆంజనేయులు, వినోద్ కుమార్ లాలుస్వామి, సిద్దా, ప్రసాద్ దుర్గన్న, ఎం నాగరాజు లు పీఏసీఎస్ అధ్యక్షులు, వైఎస్సార్సీపీ నాయకులు పైనేటి తిమ్మప్ప చౌదరితో కలిసి మండల ప్రజాపరిషత్ కార్యాలయానికొచ్చి తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ గూడెన్నకు అందజేశారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడారు. మాకు వాలంటీర్ ఉద్యోగాలిచ్చి సమాజంలో మాకంటూ ఓ గౌరవాన్ని ఇచ్చిన జగనన్న మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నామని. ధైర్యంగా ప్రజల్లోకెళ్లి జగనన్న కోసం ప్రచారం చేసి ఓట్లు వేయిస్తామన్నారు. వాలంటీర్ ఉద్యోగంలో ఉంటే ఎన్నికల ప్రచారానికి, సమావేశాలకు వెళ్లలేమన్నారు. అందుకే స్వచ్ఛందంగా వాలంటీర్ ఉద్యోగానికి రాజీనామా చేశామన్నారు. రాయదుర్గంలో ఎమ్మెల్యేగా మెట్టు గోవిందరెడ్డిని, ఎంపీగా శంకరానారాయణను, సీఎంగా జగన్మోహన్ రెడ్డి ని గెలుపించుకోవడమే తమ లక్ష్యం, ఆశయమన్నారు. జగనన్న గెలుపు కోసం అహోర్నిశలు పని చేస్తామన్నారు. మా జగనన్న గెలిస్తే మాలాంటి వారికి వాలంటీర్ ఉద్యోగాలకు రావడమే కాకుండా ఎంతో మంది పేదలకు, నిరుద్యోగులకు, రైతులకు విద్యార్థులకు మేలు జరుగుతోందన్నారు.

## నూతన వధూవరులకు పెళ్లి సామాగ్రి పంపిణీ

**డి హీరేహాళ్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోడిసిలపల్లి గ్రామలో బోయ అనసూయమ్మ వెడ్స్ బోయ నాగరాజు కాబోయే నూతన వధూవరులకు పెళ్లి బట్టలు, తాళి బొట్టు, మెట్టెలతో పాటు వివిధ సామాగ్రిని వధువు తల్లిదండ్రులకు జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి అందజేశారు. తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో పేదలకు చేయూతనిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా దాదాపు గా యాభై పేద కుటుంబాల జంటలకు సహాయం అందించడం జరిగింది. సహాయం అందుకొన్న వదువు తల్లిదండ్రులు జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయ నారాయణ, వైస్సార్సీపీ శ్రేణులు రామాంజినేయులు, విజయ భాస్కర్, ప్రసాద్, తిప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బి ఫారం అందుకున్న చిందనూరు నాగరాజు బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణ బహుజన సమాజ్ పార్టీ కార్యాలయము నందు ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూర్ నాగరాజు మాట్లాడుతూ ఈరోజు చిత్తూరు జిల్లా మదనపల్లి లో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయము నందు రాష్ట్ర అధ్యక్షులు అయిన పరంజ్యోతి మరియు రాష్ట్ర కోఆర్డినేటర్ మల్లెకల్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌతమ్ చేతుల మీదుగా చిందునూరు నాగరాజు బి ఫారం అందుకోవడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు అయినా గౌతమ్ మాట్లాడుతూ ఈసారి మన ఆంధ్ర రాష్ట్రమందు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం ఏర్పడినటువంటి బహుజన సమాజ్ పార్టీ తరఫున మన చీఫ్ జాతీయ అధ్యక్షురాలు అయిన కుమారి మాయావతి ఆశయాలను నెరవేర్చుటకు ఈరోజు తీసుకున్న బీఫారం ఎమ్మెల్యే అభ్యర్థులు అందరూ తమ తమ నియోజకవర్గాలలో బాగా ప్రచారం చేసి అఖండ మెజార్టీతో గెలుపొందాలని జాతీయ అధ్యక్షురాలు అయిన కుమారి మాయావతి ఆదేశించారు. ప్రతి ఒక్క ఎమ్మెల్యే అభ్యర్థి కచ్చితంగా ఈసారి గెలిచి అసెంబ్లీలో మన బహుజన సమాజ్ పార్టీ జెండా ఎగురువేయాలని ఆకర్షించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా అన్నమయ్య జిల్లా ఎమ్మెల్యే అభ్యర్థులు అందరూ మరియు ఎంపీ అభ్యర్థులకు బి ఫారం లో అందించడం జరిగినది అని తెలియజేశారు. ప్రత్యేకంగా రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అయిన చిందనూరు నాగరాజు మీరు ఇప్పటికే రాయదుర్గం నియోజకవర్గం నందు మంచి ఊపుగా ప్రచారం హోరెత్తించారు, ఇప్పటికే మీరు ప్రజలను మనసు గెలిచారు. ఇప్పుడు ఓటు ద్వారా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టి బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తు జెండాను ఎగరవేసి రాయదుర్గ ప్రజల సమస్యలను తీర్చడం ముందు ఉండాలని కోరారు. ఇంకా ముందుకు అలాగే ప్రచారం చేసి ఓటర్లు మహాశయుల మన్ననలు పొంది గెలుపొందాలని రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కోఆర్డినేటర్ గౌతమ్, ఉపాధ్యక్షులు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారని తెలిపారు.

## నూతన ఆలయ నిర్మాణంకు విరాళం అందజేసిన వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి క్రిష్టప్ప



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** విరాళం ఇచ్చిన వాల్మీకి సంఘం అధ్యక్షులు శ్రీమద్విరాట్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నూతన ఆలయ నిర్మాణంకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి క్రిష్టప్ప విరాళం అందజేశారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో విరాళం కోసం వచ్చిన గుమ్మగట్ట మండలం భూపసముద్రం గ్రామానికి చెందిన ఆలయ నిర్మాణం కమిటీ సభ్యులు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులను కలుసుకొని గ్రామంలో నిర్మాణం చేపట్టిన నూతన ఆలయ నిర్మాణం విషయం వివరించారు. అందుకు స్పందించిన బండి ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి. సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మనకన్న, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్ లతో చర్చించి ఆయన తనయుడు వాల్మీకి యూత్ హరీష్ కుమార్ తో కలిసి వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరపున రూ.5100లు విరాళం అందజేశారు. విరాళం అందుకున్న శ్రీమద్విరాట్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు తిప్పేస్వామి తదితరులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ అడిగిన వెంటనే విరాళం అందించి తనఓన్నత్యాన్ని చాటుకున్నారని వారు కొనియాడారు. కష్టపడి సంపాదించిన సొమ్ములో కుల, మత, రాజకీయాల కతీతంగా కాదనకుండా తనకు తోచినంత విరాళం అందించి ఆయా సామాజిక వర్గాల నుండి ప్రశంసలు అందుకుంటున్న మీకు ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని విరాళా అందుకున్న కమిటీ సభ్యులు ప్రశంసించారు.

## ఎద్దుల బండిపై వెళ్లి నామినేషన్ వేసిన బిసివై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌని ప్రతాప్ రెడ్డి

### రైతులు, ప్రజలు మనసు ఆకట్టుకున్న బిసివై పార్టీ అభ్యర్థి





**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** నామినేషన్ వేయడానికి ఎద్దుల బండి పై వెళ్లి బి సి వై ఎమ్మెల్యే అభ్యర్థి గౌని ప్రతాప్ రెడ్డి మంగళవారం నామినేషన్ వేశారు. రాయదుర్గం నియోజకవర్గంలోని గత ఐదు సంవత్సరాల నుండి రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గంలో రైతులను ఏకధాటి తెచ్చిన రైతు రక్షణ సంఘం వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది గౌని ప్రతాప్ రెడ్డి కొద్ది రోజుల క్రితం బీసీవై వ్యవస్థాపకులు రామచంద్ర యాదవ్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించడంతో బీసీవై పార్టీ గుర్తు రైతు గుర్తు ఉన్నందువలన గౌని ప్రతాపరెడ్డి తన నివాసం నుండి రైతులు ప్రజలు విద్యార్థులు నాయకులతో కలిసి ఎద్దుల బండపై వెళ్లి నామినేషన్ చేశారు. తన నివాసం నుండి నామినేషన్ కు వెళ్లే దారిలో ప్రముఖ లాయర్ గా న్యాయస్థానం ముందు ఎద్దులు బండి ఆపి న్యాయస్థానానికి నమస్కరించి నామినేషన్ కి వెళ్లారు. నామినేషన్ వేసిన అనంతరం విలేకరుల తో బీసీవై ఎమ్మెల్యే అభ్యర్థి గౌని ప్రతాపరెడ్డి మాట్లాడుతూ 70 సంవత్సరాల నుండి పరిపాలించిన గత ప్రభుత్వ నాయకులు, రాయదుర్గం అభివృద్ధి చేయలేదని ఆయన గత పాలకులపై మండిపడ్డారు . రాయదుర్గం నియోజకవర్గం లో రైతుల కోసం, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, అన్యాయాన్ని ఎదిరించి న్యాయం కోసం పోరాడే రైతు రక్షణ వ్యవస్థాపకుడైన నన్ను రాజకీయ నాయకుల అరాచకాలను ఎండ కట్టడానికి బీసీవై వ్యవస్థాపకులు రామచంద్ర యాదవ్ నాకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించారన్నారు.

నిరంతరం నియోజకవర్గ రైతులు ప్రజలు బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేస్తూ న్యాయం కోసం తపిస్తానని ఆయన అన్నారు. గత పార్టీ నాయకులకు రాయదుర్గం అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే అభ్యర్థులు మేనిఫెస్టో విడుదల చేయమని కోరగా ఏ ఒక్క రాజకీయ నాయకుడు ప్రజల సమస్యలపై మేనిఫెస్టో విడుదల చేయలేదని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న నన్ను ప్రజలు రైతులు బడుగు బలహీన వర్గాలు కుల సంఘాల నాయకులు ప్రోత్సహించడంతో రాయదుర్గం అభివృద్ధికి బీసీవై రాయదుర్గం మేనిఫెస్టో విడుదల చేయనున్నట్లు ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 1300 కోట్ల రూపాయలు రాయదుర్గం నియోజకవర్గం విడుదల చేసి రైతులను ఆదుకుంటానని చెప్పి కేవలం 130 కోట్ల రూపాయల మాత్రమే నిధులు విడుదల చేసి రైతులను నట్టేట ముంచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రధాన పార్టీ అభ్యర్థులను దుర్గం ప్రజలు చిత్తుచిత్తు ఓడిగోట్టాలని, రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. స్వార్థ రాజకీయం కోసం, వారి స్వలాభం కోసం విచ్చలవిడిగా అంగుహార్ బాటలకు వెళుతున్న ప్రధాన పార్టీ అభ్యర్థులను రైతులు ప్రజలు నమ్మే ప్రసక్తి లేదన్నారు. ప్రతిక్షణం బడుగు బలహీన వర్గాల ప్రజలకు, రైతులకు నియోజకవర్గ ప్రజలు కు అందుబాటులో ఉంటానన్నారు. రాయదుర్గం నియోజకవర్గం లో జన్మించిన వ్యక్తిగా రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవడానికి రామచంద్ర యాదవ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

నియోజవర్గ ప్రజలకు మీ పవిత్రమైన ఓటును రైతుల పక్షాన, ప్రజల పక్షాన,అన్యాయాన్ని ఎదిరించే వ్యక్తిగా ప్రజలకు న్యాయం చేయడం కోసం, ప్రజా సమస్యలపై నిరంతరం శ్రమించే వ్యక్తిగా నన్ను నియోజకవర్గ ప్రజలు ఆదరించి, మీ అమూల్యమైన ఓట్లను రైతు పార్టీ అయిన బీసీవై ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను గెలిపించాలని రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు ఆయన వేడుకొన్నారు.

అనంతరం నామినేషన్ వేయడానికి ఎద్దుల బండిలో వెళుతున్న గౌని ప్రతాప్ రెడ్డి ని చూసి ప్రజలు ఆయనకు మద్దతు తెలిపారు. ఎద్దుల బండిలో నామినేషన్ కి వెళ్ళిన ప్రతాపరెడ్డి ప్రజల మనసు ఆకట్టుకునే విధంగా నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు, కుల సంఘాల సభ్యులు, ప్రజలు యువకులు, విద్యార్థులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శంకరనారాయణ నామినేషన్...

### – భారీగా తరలిరావాలని వైసిపి నేతల పిలుపు..



కూడేరు మేజర్ న్యూస్ : అనంతపురం పార్లమెంట్ వైసిపి అభ్యర్థిగా బుధవారం శంకర్ నారాయణ నామినేషన్ వేయనున్న నేపథ్యంలో కూడేరు మండలం నుండి భారీగా శ్రేణులు తరలిరావాలని వైసిపి నాయకులు మండల ఎంపీపీ నారాయణరెడ్డి, జడ్పిటిసి భర్త అశ్విని హరీష్, జే సి ఎస్ మండల కన్వీనర్ జల్లేపల్లి దేవేంద్ర, మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ వడ్డే గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి తోపుదుర్తి రామాంజనేయులు పిలుపునిచ్చారు. కూడేరు మండలంలోని ప్రతి గ్రామం నుండి వైసిపి నాయకులు కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జల్లిపల్లి మంజునాథ్ రెడ్డి, కరుట్లపల్లి శంకరయ్య, అక్కులప్ప, దళిత నాయకులు సంజీవ రాయుడు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలోని మల్లీశ్వరి రోడ్డు, ప్రకాష్ రోడ్డులో 2 టౌన్ పోలీసుల పుట్ మార్చ్..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని 2 టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని క్రిటికల్ కాలనీలలో పోలీసులు పుట్ మార్చ్ చేశారు. సి.ఐ క్రాంతికుమార్, ఎస్సై రుష్యేంద్ర బాబుల ఆధ్వర్యంలో మల్లీశ్వరి రోడ్డు, ప్రకాష్ రోడ్డులలో కొనసా గిన పుట్ మార్చ్ తో ఎన్నికల వేళ ప్రజల్లో భరోసా కల్గింది. అనంతరం సి.ఐ, ఎస్సైలు ప్రజలతో సమావేశమయ్యారు. ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టామని... ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గొడవలు, అల్లర్లకు దూరంగా ఉం డాలన్నారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించా లన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సత్తా చాటిన నార్పల ఎం.జె.పి విద్యార్థులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన విషయం మనందరికీ తెలిసిందే. ప్రతి పేద విద్యార్థి ఒక డాక్టర్ గాను, ఒక ఇంజనీర్ గాను కావాలన్నది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యం. ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నారు అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నార్పల మండల కేంద్రంలోని ఎం.జె.పి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతిలో 30 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 30 మంది అత్యుత్తమమైన మార్కులు సాధించారు. 500 కు పైగా 15 మంది విద్యార్థులు మార్కులు సాధించారని ఎం.జె.పి పాఠశాలల కన్వీనర్ సంగీత కుమారి తెలిపారు. నార్పల ఎం.జె.పి పాఠశాలకు చెందిన ఇందుకూరి కావ్య 585 మార్కులు సాధించి జిల్లాలోని బీసీ గురుకులాల్లో నే టాపర్గా నిలిచిందని ఆమె తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, చొరవ తీసుకొని చదివించడం వల్లే 100% ఉత్తీర్ణత సాధించామని కన్వీనర్ సంగీత కుమారి తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఎం.జె.పి విద్యార్థులు అత్యుత్తమమైన ఫలితాలు సాధించారని, ఇంతటి విజయం సాధించడానికి ప్రత్యేకమైన శ్రద్ధ, చొరవ చూపిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.

## నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి

### – ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



నియోజకవర్గంలోని ఆరు మండలాల వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొనాలన్నారు. ఉదయం 8:30 గంటలకు సత్తెమ్మ గుడి సర్కిల్ వద్ద నుండి భారీ ర్యాలీగా బయలుదేరి ఎనుముల పల్లి ఆర్డీవో కార్యాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగుతుందన్నారు. పార్టీ శ్రేణులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజల తలరాత మార్చే ఎన్నికలివి..

### – డబ్బు ,మద్యం ప్రలోభాలకు గురి కావద్దు – పుట్టపర్తి టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర, పల్లె కృష్ణ కిషోర్ రెడ్డి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :**ప్రజల తలరాత మార్చే ఎన్నికలివి అని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, భర్త యువ నేత పల్లె క్రిష్ణ కిషోర్ రెడ్డిలతో కలిసి నల్లమాడ మండలం రెడ్డి పల్లి పంచాయతీ లో ఇంటింటా పర్య%అ% టించి సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. అంతకు ముందు రెడ్డిపల్లికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోడలు పల్లె సింధూర,కుమారుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి కి స్థానిక ప్రజలు పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి వారిని ఆశీర్వదించారు. ప్రచారానికి ప్రజల్లో అనూహ్య స్పందన లభించింది. టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర,కిషోర్ కు మద్దతుగా వందలాది మంది జనం వెంట నడిచారు. యువత మహిళలు వృద్ధులను వారు ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి పల్లె సింధూర ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పల్లె సింధూర రెడ్డి,వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల తల రాత మార్చే ఎన్నికలనీ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అభ్య ర్థించారు. డబ్బు , మద్యం ప్రలోభాలకు లొంగకుండా మంచి పాలన ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర ను ఎన్ను కోవాలని కోరారు. ప్రత్యర్థి పార్టీ ఇచ్చే డబ్బు, మద్యం ప్రలో భాలకు లొంగకుండా మంచి పాలన చేసే మంచి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి హిందూ పురం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పార్థసా రథినీ ఆశీర్వదిం చాలని కోరారు. టిడిపి తీసుకొచ్చిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు .టీడీపీ అధికారంలోకి వస్తే యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటా మని అన్నారు.ప్రతి నెల రూ 3వేలు నిరు ద్యోగి భృతి ఇస్తామ న్నారు. చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో ఏడాదికి 15000 అమ్మకు వందనం పథకం ద్వారా అందజేస్తామ న్నారు. అర్హులైన ప్రతి రైతుకు ఏటా 20 వేల రూపాయలు పంట పెట్టుబడి కింద ఆర్థిక సాయం అందజేస్తా మన్నారు. ఇంటికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామ న్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామ న్నారు. 18 ఏళ్లు నిండి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న మహిళలకు ఆడబిడ్డ నిధి 1500 అందజేస్తా మన్నారు. 50 సంవత్సరాలు నిండిన బీసీ వర్గాలకు ప్రతినెల 4 000 పింఛన్ అంద జేస్తామని వెల్లడించా రు.

### ప్రశాంతమైన పుట్టపర్తి నీ కాపా డుకుందాం..

### పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి

ప్రశాంతి నిలయానికి మారుపేరు గాంచిన పుట్టపర్తి నీ కాపాడుకుందామని టిడిపి యువనేత పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి ప్రజలకు పిలుపుని చ్చారు. ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవ ర్గంలో జరిగిన అభి వృద్ధి శూన్యం అన్నారు. కనీసం జగన్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలకు గతి లేదన్నారు.193 చెరువులకు హంద్రీ నీవా నీళ్లు ఇస్తామని ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలకు హామీ ఇచ్చి అధికా రంలోకి వచ్చి ఐదేళ్లు కావస్తున్నా ఇక జనం చెవుల్లో వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పూలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, అయన మాయ మాటలు నమ్మకుండా ఈ ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్య కర్తలు అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంతోనే వైసీపీలో చేరికలు

### – వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి రూరల్ మండలంలోని బొంతల పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య 150 కుటుంబాలతో కలిసి పుట్టపర్తి శాసనసభ్యులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలోకి చేరారు. మంగళ వారం పార్టీలో చేరిన వారిలో ఈశ్వరయ్య, ఈశ్వరమ్మ, గంగులప్పా, చంద్రశేఖర్ రామచంద్ర, నారాయణ, నాగప్ప, కుల్లయప్ప, వెంకట రామమ్మ, జయమ్మ, కిష్టయ్య, శ్రీను, నాగభూషణ, చెన్నకేశవులు, సుశీలమ్మ తదితరులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులతో పుట్టపర్తి నియోజకవర్గంలో మరోసారి వైసీపీ జెండా ఎగరబోతుందన్నారు. 15 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు సేవ చేయలేని దుర్మార్గుడు పల్లె రఘునాథ్ రెడ్డి అని సొంత ప్రయోజనాల కోసం కార్యకర్తలు పైన కేసులు పెట్టించిన స్వార్థపరుడు అని విమర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో సైకిల్ మునిగి పోయిన పడవ కంటే దారుణమైన పరిస్థితుల్లో ఉందన్నారు. ఇల్లరికం అల్లుడు పుట్టపర్తి నియోజకవర్గానికి అవసరం లేదు ఇల్లరికం అల్లుడిని అనంతపురం వరకు తరిమి తరిమికొట్టాలన్నారు. పుట్టపర్తి నియోజక వర్గంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటున్నామన్నారు. జాతీయ రహదారు ల రాకతో



పుట్టపర్తి నియోజకవర్గం గొప్పగా అభివృద్ధి చెందుతుం దన్నారు. గ్రామం ఏర్పడిన నాటి నుండి బొంతలపల్లి గ్రామానికి రోడ్డు లేదని వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత శ్రీధర్ రెడ్డి కృషి తో గ్రామానికి రోడ్డు ఏర్పడిందన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి శ్రీధర్ రెడ్డి నీ పుట్టపర్తి ఎమ్మెల్యే గా బోయ శాంతమ్మ ని హిందూపూర్ పార్లమెంట్ ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వైసీపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే ఎన్నికల భాగస్వామ్యంపై ర్యాలీ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జాయింట్ కలెక్టర్ రిటర్నింగ్ ఆఫీసర్, 149ఎ/సి ఉరవకొండ వారి ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులకు పంచాయతి కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్స్ లకు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ లకు బుధవారం ఉదయం క్రమ బద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం పై ర్యాలీ కార్యక్రమం ను స్థానిక ఎంపీడీవో కార్యాలయము నుండి చేపట్టడం జరుగుతుంది. కావున వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతి కార్యదం ర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్ , వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ అందరు ఈ కార్యక్రమంలో తప్పక పాల్గోనాలని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంను మనమందరం పూర్తి స్థాయిలో సహకరించుకుంటూ విజయ వంతం చేయాలని ఎంపీడీవో సుబ్బరాజు కోరారు.





## రేకులకుంటలో టీడీపీ ఇంటింటా ప్రచారం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండలంపరిధిలో ని రేకులకుంట గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు చెక్కా రమణమూర్తి ఆధ్వర్యంలో శింగనమల నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, రామలింగారెడ్డి, హనుమంత రెడ్డి పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో ప్రచార రథం పై రోడ్ షో నిర్వహించారు. బండారు శ్రావణశ్రీకి గ్రామంలోని మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు.గ్రామంలో బాణసంచ కాలుస్తూ యువకులు కేరింతలు కొట్టారు.బాబు సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరిస్తు వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి మండల నాయకులు కార్యకర్తలు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

## పోతుల లక్ష్మి నరసింహులు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని పదవ డివిజన్ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన 50 మంది వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో మంగళవారం చేరారు. వారికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. త్వరలో జరిగే ఎమ్మెల్యే ఎన్నికల్లో తన గెలుపు కోసం కష్టపడి పని చేయాలని దగ్గుబాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు రమణారెడ్డి. ఎస్.సి నాయకులు నాగరాజు, పెద్దన్న, మధు, భార్గవ్, రామంజీ, పెద్దన్న, కుళ్ళయప్ప తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్, వామపక్షాల పార్టీలతోనే ప్రజలకు సంక్షేమ పాలన

### – సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి జాఫర్ నామినేషన్ ర్యాలీలో రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** దేశంలో ,రాష్ట్రంలో కాంగ్రెస్ వామపక్ష పార్టీలు బలపరిచిన ఎమ్మెల్యే ,ఎంపీ అభ్యర్థుల గెలుపుతోనే ప్రజలకు సంక్షేమ పాలన అందించడం సాధ్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఇండియా కూటమి ఆధ్వర్యంలో సిపిఐ అనంత అర్బన్ అభ్యర్థిగా సి. జాఫర్ నామినేషన్ ర్యాలీని కృష్ణ కళామందిర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు వేలాదిమంది కార్యకర్తలు అభిమానులతో అనంత పట్టణం సిపిఐ,కాంగ్రెస్ జెండాలతో, నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబులేసు, జగదీష్, సిపిఎం కార్యవర్గ సభ్యులు రాంభూపాల్, కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి శైలజనాథ్, సిపిఐ అనంత అర్బన్ అభ్యర్థి సీ. జాఫర్, కాంగ్రెస్ పార్టీ అనంతపురం ఎంపీ పాలమల్లి , జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ, దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా 542 పార్లమెంటు స్థానాల్లో ఎన్నికల జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, వై ఎస్ ఆర్ పార్టీలు భారతీయ జనతా పార్టీకి మద్దతు పలకడానికి పోటీ పడుతున్నారన్నారు. నరేంద్ర మోడీ వచ్చి పది సంవత్సరాల కాలంలో అంబానీలు,ఆదాని కార్పొరేట్లకు పెంచి పోషిస్తూ సాధారణ ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ఈ దేశాన్ని పేదరికాన్ని పెంచి పోషిస్తున్నాడు అన్నారు. రైతుల సమస్యలపై పోరాడే వాళ్ళ మీద ఉక్కు పాదం వేస్తున్నారు అన్నారు. యువతకు సంవత్సరానికి రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇప్పిస్తామని వాగ్దానం చేసి యువతను మోసం చేశారన్నాడు. విదేశీ బ్యాంకు లో ఉండే నల్ల డబ్బును వెనక్కి తెప్పిస్తాను అన్న ఈ పెద్దమనిషి ఈరోజు జాతీయ బ్యాంకుల్లో రుణాలు ఎగ్గొట్టి విదేశాలు వెళ్తుంటే వారి మీద ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు. దేశంలో కోట్ల మంది ముస్లిం, క్రైస్తవులకు



వ్యతిరేకంగా విష ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రైవేట్ ప్రాపర్టీ లను ముస్లింలకు పంచుతారని చెప్పి ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొడుతున్నారన్నారు. భారతదేశ ప్రమాదంలో ఉందని కేంద్రంలో బిజెపి పార్టీ వస్తే కచ్చితంగా అంబేద్కర్ రాజ్యాంగం అమల్లో ఉండదన్నారు. రాజ్యాంగాన్ని పక్కనపడేసి దేశంలో లౌకికవాదం , ప్రజాస్వామ్యం ఉండదన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికలు కీలకమైందన్నారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో అనంతపురం అర్బన్ అభ్యర్థిగా సిపిఐ పార్టీ జాఫర్ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేయాలన్నారు. అనంతపురం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పాలమల్లి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య, అనంత నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు,జిల్లా కార్యవర్గ సభ్యులు సి లింగమయ్య, టి నారాయణస్వామి, జి సంతోష్ కుమార్, నాగరాజు, సహాయ కార్యదర్శులు అలిపిర, రమణ, మైనారిటీ సిపిఐ నగర ప్రధాన కార్యదర్శి ఖాజ హుస్సేన్, సింగనమల నియోజకవర్గ కార్యదర్శి పి నారాయణస్వామి, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి పి రామకృష్ణ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీవై పార్టీ తాడిపత్రి నియోజకవర్గం అభ్యర్థిగా డాక రాజు నామినేషన్ దాఖలు

తాడిపత్రి మేజర్ న్యూస్ : బీసీవై పార్టీ తాడపత్రి నియోజకవర్గం అభ్యర్థిగా డాక రాజు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. డాకరాజు తన కార్యాలయం నుండి కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంభూపాల్ రెడ్డికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసివై పార్టీ చెరకు రైతు జెండా గుర్తు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయ ధ%శీ%కా మోగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి బీసీవై పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాల ప్రజలు బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ కి అండగా నిలుస్తున్నారని, బీసీవై పార్టీని ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీవై



పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ కీచక పాలనను ప్రజలే అంతమొందిస్తారు..

### – రానున్నది స్వర్ణయుగం – మా కూటమి పాశుపతాస్త్రం – జెండాలు వేరైనా ఎజెండా ఒక్కటే – ఎన్నికల ప్రచారంలో నందమూరి బాలకృష్ణ

**హిందూపురం మేజర్ న్యూస్:** జగన్ కీచక పాలనను ఓటు అనే అస్త్రంతో ప్రజలే అంతమొందిస్తారని,రానున్నది స్వర్ణయుగమని ఎన్నికల ప్రచారంలో బాలకృష్ణ పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ వారం నందమూరి బాలకృష్ణ లేపాక్షి మండలంలోని కల్లూరు, నాయన పల్లి, కొండూరు, మల్లిరెడ్డిపల్లి, చోలస ముద్రం, బిసల మానేపల్లి ,వెంకటాపురం, లేపాక్షి గ్రామా ల్లో ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో ప్రజలందరినీ అవివాదం చేస్తూ నమస్కరిస్తూ ఎన్నికలు గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ప్రచార పర్వంలో అన్ని గ్రామాల్లో బాలయ్యకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లు జరిగిన జగన్ పాలన కీచక పాలన ఈ కీచకునికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో అంతమొందిస్తారన్నారు.

రానున్నది స్వర్ణ యుగం అన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు దేశం పాలనలో సురక్షితంగా, సుభిక్షంగా సుపరిపాలనతో వర్థిల్లుతుందని ప్రజల ఆశీర్వాదమే మాకు శ్రీరామరక్ష అని, ఇంత మంది ప్రజలు ఆశీర్వాదం పూర్వజన్మ



సుకృతం అన్నారు. తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి ఓ పాశుపత అస్త్రం, ఈ కూటమిని ఎవరు ఆపలేరని, మా జెండాలు వేరైనా ఎజెండా ఒక్కటే అన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే మా లక్ష్యం మా దేయం అన్నారు. తెలుగు దేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజల జీవితాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని,టిడిపి బిజెపి జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ప్రతి గ్రామంలోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి పరచుకోవచ్చని గ్రామ వికాసం మహిళా సాధికారత అందరి కళ్లలో ఆనందం చూడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అందుకు ప్రతి ఒక్కరు ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు సహకారం అందించాలని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు.టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో అద్భుతమైన పథకాలను తీసుకురావడం జరిగిందని అధికారంలోకి రాగానే ఆ పథకాల ద్వారా ప్రజల జీవితంలో వెలుగులు నింపగలమని పేర్కొన్నారు.సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించిన వంటి అద్భుతమైన పథకాలను రూపొందించడం జరిగిందని ప్రజలు మంచి మనసుతో దీవించాలని పేర్కొన్నారు. అదేవిధంగా లేపాక్షి మండలంలో ఈ ప్రజాదరణ నాకు చాలా ఆనందోత్సాహాలను కలిగించిందన్నారు. ప్రజలు అభిమానులు గ్రామ గ్రామాల్లోనూ డప్పు వాయిద్యాలతో , పటాసులు పేలుస్తూ, గజమాలతో ఘనస్వాగతం పలికారు. సాయంత్రం లేపాక్షిలో జన ప్రభంజనంతో తుమ్మితులకింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.